/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
ఆదివారం
22-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 263
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, ఆదివారం, తిథి : అష్టమి సా.07.59 వరకు, నక్షత్రం: ఉత్తరాషాఢ, సా:06.44 వరకు, వర్జ్యం: సా.04.20-05.46 వరకు, దుర్ముహూర్తం: సా.04.14-05.00 వరకు, రాహుకాలం: సా.10.29-11.59 వరకు



## నేడు సద్దుల బతుకమ్మ..

**చివరి రోజు ట్యాంక్‌బండ్‌పై ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా నేడు(ఆదివారం) సద్దుల బతుకమ్మను సంబురంగా జరుపుకోనున్నారు. ఇక, హైదరాబాద్ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. బతుకమ్మ చివరి రోజు ట్యాంక్‌బండ్‌పై ఘనంగా వేడుకలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు లుంబినీ పార్కు, అప్పర్ ట్యాంక్‌బండ్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ కారణంగా వాహనదారులు ..మిగతా 2లో



## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో క్లీన్ స్వీప్..

**12 సీట్లు గెలవబోతున్నాం**

**మంత్రి కేటీఆర్**

**కాంగ్రెస్‌లో సీనియర్లకు అవమానం**

**బిసిలను అణగదొక్కే యత్నాలు**

**బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన చెరుకు సుధాకర్..**

**గులాబీ కండువా కప్పిన కేటీఆర్, హరీశ్‌రావు**

వివరాలు.. 2లో



## నింగిలోకి దూసుకెళ్లిన టీవీ-డీ1

**గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు**

**'గగన్‌యాన్'కి మరింత చేరువయ్యాం**

**తొలుత స్వల్ప అంతరాయం..**

తొలుత టీవీ-డీ1 ప్రయోగాన్ని ఉదయం 8 గంటలకు చేపట్టేందుకు ఇస్రో ప్రయత్నించింది. అయితే, సాంకేతిక లోపం తలెత్తడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేశారు. అనంతరం ఆ లోపాన్ని గుర్తించి సరిచేశారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు రెండోసారి ప్రయత్నించగా.. ఈ సన్నాహక పరీక్షను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది.

**గగన్‌యాన్‌లో భాగంగా ముగ్గురు వ్యోమగాములను నేల నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి పంపాలన్నది ఇస్రో లక్ష్యం**

**ప్రయోగం విజయవంతమైంది: సోమనాథ్**

టీవీ-డీ1 పరీక్షను విజయవంతంగా నిర్వహించడంతో ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. 'టీవీ-డీ1 మిషన్‌ను విజయవంతంగా పరీక్షించాం. వ్యోమగాముల భద్రతకు సంబంధించిన వ్యవస్థ సమర్థతను దీని ద్వారా విశ్లేషించగలిగాం. తొలుత సాంకేతిక లోపం రాగానే వెంటనే గుర్తించాం. దాని సరిచేసి మళ్లీ ప్రయోగించాం. క్రూ మాడ్యూల్ సురక్షితంగా బంగాళాఖాతంలో దిగింది' అని సోమనాథ్ వెల్లడించారు.



వివరాలు.. 2లో

**ఇస్రో ప్రయోగంపై ప్రధాని ప్రశంసలు**



నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్.. పారాచూట్ల సాయంతో బంగాళాఖాతంలో సురక్షితంగా దిగింది. ఇదే విషయాన్ని వెల్లడిస్తూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఓ ట్వీట్ చేసింది. దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. 'గగన్‌యాన్' సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు. 'భారత మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసింది. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు' అంటూ టీవీ-డీ1 పరీక్ష విజయవంతంపై ప్రధాని మోదీ



## గాజాపై బాంబుల వర్షం..

**సేఫ్ జోన్లపై ఇజ్రాయెల్ దాడులు**

**గాజాస్ట్రిప్, అక్టోబర్ 21:** హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో గాజా అల్ల కల్లోలంగా మారింది. లక్షలాది మంది పాలస్తీనియన్లు మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటివరకు దాదాపు 10లక్షల మందికి పైగా ..మిగతా 2లో



## భారత్‌తో దౌత్య వివాదం..

**కెనడాకు మద్దతుగా అమెరికా, యూకే..**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21 :** ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఇండియా-కెనడా దేశాల మధ్య తీవ్ర దౌత్య వివాదానికి కారణమైంది. ఈ మంటలు ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. పదేపదే కావాలనే కెనడా, ఇండియాను టార్గెట్ చేస్తూ ..మిగతా 2లో



## వచ్చే వారం కాంగ్రెస్ పూర్తి స్థాయి మేనిఫెస్టో

**6 గ్యారెంటీలతోపాటు మరికొన్ని హామీలు..!**

**కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ డి.శ్రీధర్ బాబు**

**తెలంగాణ కాంగ్రెస్ ఆశావహుల్లో టెన్షన్**


6

## కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తా..

**లేకున్నా ప్రచారం చేస్తా..**

**అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నా**

**దివంగత గద్దర్ కుమార్తె వెన్నెల వెల్లడి**



2



## సీఎం, డిప్యూటీ సీఎం మద్దతు పాకిస్తాన్‌కా, ఆస్ట్రేలియాకా?

**కాంగ్రెస్ పార్టీపై కుమారస్వామి విమర్శలు**

**బెంగళూర్, అక్టోబర్ 21 :** జేడీఎస్ నేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లపై విమర్శలు గుప్పించారు. సీఎం, డిప్యూటీ సీఎం కొందరు సహచరులతో కలిసి బెంగళూర్ చిన్నస్వామి ..మిగతా 2లో

## అలా చేస్తే తాట తీస్తా..

**బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు..**

**మాజీ మంత్రి తుమ్మల**



**ఖమ్మం, అక్టోబర్ 21 (మనం న్యూస్):** నాలుగు సంత్సరాలలో విచ్చలవిడితనంగా బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మాజీ మంత్రి తుమ్మల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి తుమ్మల విస్తృతంగా పర్యటిస్తున్నారు. మామిళ్ళగుడెంలో వెంకట కృష్ణ అపార్ట్ మెంట్‌లో జరిగిన ఆత్మీయ పలకరింపులో తుమ్మల మాట్లాడుతూ.. ఈ నాలుగు సంత్సరాలలో విచ్చలవిడితనంగా బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. ఈ రోజుల్లో కూడా ఇలాంటి పరిపాలన చేస్తున్నారు అంటే మన అందరికీ సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేరే చోట పోటీ చేయాల్సిన అవసరం ఉన్న.. ఇక్కడ అదిరిచ్చి బెదిరించి ప్రజలను భయపెట్టాలని చూస్తున్నారు.. అందుకే ఇక్కడి నుండి చేస్తున్నానని తుమ్మల స్పష్టం చేశారు. ఇలాంటి కథలు నలబై సంత్సరాల క్రితమే చూసినా అని తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి తోటి అందరూ అభిమానించేలా నలబై సంత్సరాలు రాజకీయాలు ..మిగతా 2లో

## బలిదేవత ఇటలీ రాణి

**బతుకమ్మను అవమానిస్తే సహించం**

**తెలంగాణను అన్ని విధాలుగా నమ్మకద్రోహం చేశారు**

**మలిదశ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు ఎందో బలిదానాలు చేశారు**

**కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటు పట్ల తీవ్ర జాప్యం**

**పార్లమెంట్‌లో ఒక్కసారైనా రాహుల్ తెలంగాణ ప్రయోజనం గురించి మాట్లాడారా?**

**జీవన్‌రెడ్డికి మైండ్ ఎప్పుడో పోయింది**

**ఏం చేశారని ఓట్లు వేయాలి : ఎంఎల్‌సి కవిత**



**జగిత్యాల, అక్టోబర్ 21 (మనం న్యూస్):** ప్రత్యేక రాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ 2009లో దీక్ష చేస్తే ఇచ్చినటువంటి తెలంగాణను వెనక్కి తీసుకొని వందలాది బిడ్డల ప్రాణాలను తీసుకున్న ఇటలీ రాణి సోనియాగాంధీ బలిదేవత అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. జీవన్ రెడ్డి కొంచెం సోయి ..మిగతా 2లో

**మంచిమాట**

ప్రాణం పోసేదాన్ని మందు
అంటాం ప్రాణం తీసేదాన్ని
కూడా మందు అనే అంటాం
పేర్లు ఒకేలా ఉన్నా గుణంలో
తేడా ఉన్నట్టు మనుషులంతా
ఒకేలా ఉన్నా వారి వారి
మనసుల్లో తేడా ఉంటుంది.

**శుభోదయం**

## బీసీలకు 20 పైగా సీట్లు..

**బీజేపీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం..**

**కాంగ్రెస్, బీఆర్‌ఎస్ బీసీలను బానిసలుగా చూస్తున్నారు**

**బీసీలకు బీజేపీ అవకాశం కల్పిస్తుంది**

**బీజేపీ ఎంపీ లక్ష్మణ్**



**హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** అభ్యర్థుల ఎంపికలో బీజేపీ సామాజిక న్యాయం పాటిస్తుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మూడు రాష్ట్రాల అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ చర్చించిందని అన్నారు. తెలంగాణ నుంచి 50 పైగా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తు పూర్తి చేసి కేంద్ర ఎన్నికల కమిటీకి అందించామన్నారు. ఏక్షణంలో అయినా అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. అభ్యర్థుల ఎంపికలో బీజేపీ సామాజిక న్యాయం ..మిగతా 2లో

## సమాజ సేవే పోలీసుల ఊపిరి

**పోలీసుల నిరంతర త్యాగాలతో ప్రశాంతత జీవనం**

**'అమరులువారు' అనే పుస్తకాన్ని డీజీపీ ఆవిష్కరణ**

**అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేం**

**డిజిపి అంజనీకుమార్**



వివరాలు.. 6లో

**పండుగపూట కూడా ప్రజల రక్షణే ధ్యేయంగా రోడ్లపై గస్తీ కాస్తుంటాం..!: డిజిపి**

## ఐపీఎస్ అధికారుల బదిలీలు

**టాస్క్‌ఫోర్స్ డీసీపీగా నితికా పంత్..**

**ఆ పోస్టులో మహిళను నియమించటం ఇదే తొలిసారి**

**సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ**



6

## సీఎం, డిప్యూటీ సీఎం మద్దతు పాకిస్తాన్‌కా, ఆస్ట్రేలియాకా..?

(మొదటిపేజీ తరువాయి)

స్టేడియంలో జరిగిన పాకిస్తాన్ వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ చూసేందుకు వెళ్లారు. దీనిపై కుమారస్వామి శనివారం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం కష్టకాలంలో ఉంటే ప్రభుత్వం మాత్రమ క్రికెట్ మ్యాచులు చూస్తోందని ఆరోపించారు.ఈ మ్యాచ్‌లో మీరు పాకిస్తాన్‌కి మద్దతు ఇచ్చారా..? లేక ఆస్ట్రేలియాకు మద్దతు ఇచ్చారా..? అని సెటైర్లు వేశారు. ప్రజలు ప్రభుత్వంలో అవినీతి గురించి మాట్లాడుతుకుంటున్నారని అన్నారు. ప్రజలు మాకు అధికారం ఇచ్చారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.. పర్సంటేజీలు, అవినీతిపై ప్రజలు మాట్లాడుకుంటున్నారు, మేం చెప్పినట్లు చేశామని కాంగ్రెస్ చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని కుమారస్వామి అన్నారు.రాష్ట్రప్రభుత్వం, కేంద్రం సహాయం కోసం లేఖలు రాసింది, రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు కేంద్రాన్ని కలవాలని ప్రభుత్వానికి సూచించారు. కొన్ని జిల్లాల్లో నీటి కొరత ఉందని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కర్ణాటకలో జేడీఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకుంది. ఇరు పార్టీలు 2024 లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కుమారస్వామి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

## గాజాపై బాంబుల వర్షం..

(మొదటిపేజీ తరువాయి)

పాలస్తీనియన్లు శరణార్థులుగా మారారు. దక్షిణ గాజా సురక్షితమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో జరుగుతున్నది వేరు. గాజాలో సురక్షితమైన జోన్లు ఏవీ లేవని ఇ జ్రాయెల్ మిలటరీ అధికారిక ప్రతినిధి నిర్ దినార్ శుక్రవారం మీడియాతో చెప్పారు. ఇజ్రాయెల్ బాంబు దాడులపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తున్నది. 'దక్షిణ గాజాలో పాలస్తీనియన్లు ఉండలేని పరిస్థితి ఏర్పడింది. గాజా అంతటా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. ఉత్తర గాజాకు వెళ్లినవారంతా మళ్లీ తిరిగి వెనక్కి వస్తున్నారు' అని ఐరాస మానవ హక్కుల అధికార ప్రతినిధి రవీనా శ్యామ్‌దాసానీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు సమకూర్చిన సామగ్రితో కూడిన వాహనాలు ఈజిప్టుగాజా సరిహద్దులోని రఫా క్రాసింగ్ వద్ద బారులు తీరాయి. దాదాపు 200 ట్రక్కుల్లో మూడు వేల టన్నులకుపైగా సామాగ్రి అక్కడికి చేరుకున్నట్టు సమాచారం. ఈ ట్రక్కులు శనివారం లేదా ఆ తర్వాత గాజాలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటో నియొ గుటెర్రస్ తాజాగా తెలిపారు. సహాయ సామాగ్రి వీలైనంత త్వరగా గాజాకు చేరుకునేలా సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతున్నట్టు ఐరాస మానవతా వ్యవహారాల విభాగం ప్రతినిధి ఒకరు మీడియాతో చెప్పారు. గాజాలోని ఖాన్‌యూనిస్‌లో పిల్లలు, మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో గాయపడుతున్నారు. గాజా దక్షిణ సరిహద్దు వెంబడి వందలాది మందిని అంబులెన్సుల్లో స్థానిక దవాఖానకు తరలిస్తున్నారు. గాజాలో రెండో అతిపెద్ద దవాఖాన 'నాజర్ హాస్పిటల్ క్షతగాత్రులతో, శరణార్థులతో నిండిపోయింది.

## భారత్‌తో దౌత్య వివాదం..

(మొదటిపేజీ తరువాయి)

పలు వ్యాఖ్యలు చేస్తోంది. ఇదిలా ఉంటే దౌత్య సమానత్వం కోసం ఇండియా, కెనడాకు సంబంధించిన 41 మంది దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాని కోరింది. అక్టోబర్ 10 వరకు డెడ్ లైన్ విధించింది. లేకపోతే వారికి దౌత్యవేత్తలకు ఇస్తున్న రక్షణలను తొలగిస్తామని తెలిపింది. అయితే ఇరు పక్షాల చర్యల కారణంగా ఇది అక్టోబర్ 20 గడువు ఇచ్చింది. ఈ నేపథ్యంలో నిన్న కెనడా తన 41 మంది దౌత్యవేత్తలను ఇండియా నుంచి తిరిగి రప్పించుకుంది. ఇదిలా ఉంటే భారత్ వియన్నా కన్వెన్షన్ ను ఉల్లంఘిస్తుందని కెనడా గగ్గోలు పెడుతోంది. అయితే దౌత్య సమానత్వాన్ని కోరుకోవడాన్ని నిబంధనల ఉల్లంఘనగా చెప్పుకోవద్దని భారత్ కెనడాకు సూటిగా సూచించింది. ప్రస్తుతం భారత్, కెనడాల్లో ఇరు వైపుల 21 మంది దౌత్యవేత్తలు ఉన్నారు. ఈ నేపథ్యంలో మరోసారి కెనడాకు అమెరికా, యూకే దేశాలు వత్తాసు పలికాయి. వియన్నా ఒప్పంద సూత్రాలను, దౌత్యసంబంధాలపై భారత్ తన బాధ్యతలను నిర్వర్తించాలని తాము ఆశిస్తున్నట్లు అమెరికా వ్యాఖ్యానించాంది. మరోవైపు యూకే కూడా కెనడాకు మద్దతు ప్రకటిస్తూ వ్యాఖ్యానించింది. ''భారత్ నుంచి కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించాలనే భారత నిర్ణయాన్ని మేం అంగీకరించలేము. దౌత్యపరమైన రక్షణలను ఏకపక్షంగా ఎత్తివేయడం, వియన్నా ఒప్పందానికి అనుగుణంగా లేదు'' అంటూ యూకే విదేశాంగ కార్యాలయ అధికార ప్రతినిధి వెల్లడించారు.

## అలా చేస్తే తాట తీస్తా..

(మొదటిపేజీ తరువాయి)

చేసినానని అన్నారు. ఇలాంటి కుండాకొరు రాజకీయాలు చేయాల్సిన అవసరం నాకు లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా వాళ్ళ మాట విని పనికి మాలిన అధికారులు ఎవరైనా పనిచేస్తే వాళ్ళ తాట తిస్తా అని హెచ్చరించారు. ఖమ్మంలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు వచ్చానని, మీ పిల్లలు విదేశాల్లో ఉంటే ఇక్కడ మీరు ప్రశాంతంగా ఉండాలనేదే నా కోరిక అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు భయంతో గడుపుతున్నారని తెలిపారు. దేశం గర్వించేలా చేసిన నందమూరి తారక రామారావు లాంటి మహానేత ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రామారావు, చంద్రబాబు, కేసీఆర్ ప్రభుత్వంలో వచ్చిన అవకాశాన్ని జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావుకు 200 కుటుంబాలు మద్దతుగా నిలిచాయి.

**తుమ్మల ఫైర్.. మంత్రి పువ్వాడపై సంచలన ఆరోపణలు**

నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.. నా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఖమ్మం మైనార్టీలు నాకు అండగా ఉన్నారు. మైనార్టీల సంక్షేమంతో పాటు వారికి ఎన్నో రాజకీయ అవకాశాలు దక్కేలా పాటుపడ్డాను. ఖమ్మంలో ఎంతో అభివృద్ధి చేశాను. అరాచక, అవినీతి లేని 'ప్రశాంతమైన ఖమ్మం కోసం మైనార్టీ సోదరులు ఆలోచన చేయాలి' అని కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో మంత్రి అజయ్ కుమార్ను కాశీం రజ్వీతో పోల్చారు తుమ్మల. తాను మంత్రిగా ఉన్నప్పుడు కేవలం అభివృద్ధి కావాలని జనాలు అడిగేవా రు. కానీ, ఇప్పుడు మాత్రం మా భూములు కబ్జా అయ్యాయని జనం లిస్ట్ తీసుకువచ్చి నాకు చెబుతున్నారు. పోలీసులు కూడా అధికారం ఉన్న వారి వైపే ఉన్నారని.. తప్పుడు కేసులు పెడుతున్నా రని అన్నారు. మంత్రిగా అజయ్ కుమార్ మంచి చేయాల్సింది పోయి నాలుగేళ్ల కాలంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఫైరయ్యారు.


# బలిదేవత ఇటలీ రాణి

(మొదటిపేజీ తరువాయి)

తెచ్చుకొని మాట్లాడాలని కవిత సూచించారు. నన్ను క్వీన్ ఎలిజబెత్ రాణి అని పిలుచుడు కాదు.. నేను మీ ఇటలీ రాణిని కాదు. మీ ఇటలీ రాని లెక్క నేను వందలాది తెలంగాణ బిడ్డల ప్రాణాలను నేను బలి తీసుకోలేదు. మీరు దిగజారిపోయి హోదాను మరిచిపోయి తెలంగాణకు ప్రతీక అయినటువంటి బతుకమ్మను అవమానించినా కూడా నేను సంయమనంతో మాట్లాడుతున్నా అని కవిత వ్యాఖ్యానించారు. జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డిని తప్పకుండా తిరస్కరిస్తారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ బబ్బర్ షేర్ కాదు? ఆయన పేపర్ టైగర్ అని కవిత మండిపడ్డారు. శనివారం మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ.. నెహ్రూ కాలం నుంచి వాళ్ల కుటుంబానికి తెలంగాణతో అనుబంధం ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, తెలంగాణతో రాహుల్ గాంధీ కుటుంబానికి నమ్మకద్రోహపు అనుబంధం ఉన్నదని మండిపడ్డారు. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన 369 మందిని తుపాకులతో కాల్చి చంపించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బిడ్డ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉన్న అంజయ్యను రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ అవమానించారని చెప్పారు. సీఎం కేసీఆర్ చావు నోట్లో తల పెడితే 2009లో తెలంగాణ ఏర్పాటును ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకుంటే వందలాదిమంది బిడ్డల చావులకు సోనియాగాంధీ కారణమయ్యారని అన్నారు. ప్రజా పోరాటాలతోనే 2014లో తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. ఆ తర్వాత కూడా తెలంగాణ కోసం పార్లమెంటులో సహకారంగా ఒక్క మాట కూడా రాహుల్ గాంధీ మాట్లాడలేదని కవిత పేర్కొన్నారు. ఆయన రాహుల్ గాంధీ కాదు? ఎలక్షన్ గాంధీ. ఎన్నికలు రాగానే అనుబంధము, కుటుంబము, మన్నుమశానం అని చెబుతున్నారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రలో కలిపినప్పుడు, హైకోర్టు కావాలని మేము పార్లమెంట్‌లో పోరాటం చేసిననాడు, విభజన హామీల్లో ఒక్క హామీని కూడా బీజేపీ ప్రభుత్వం నెరవేర్చకపోతే, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోతే, రాహుల్ గాంధీ ఎక్కడున్నారు? ఎందుకు మాట్లాడలేదు ? మాట్లాడే మనసు ఎందుకు రాలేదు ? అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. పార్లమెంటులో సోనియాగాంధీ ఆంధ్రకు రావలసిన హక్కుల గురించి మాట్లాడారు కానీ తెలంగాణ హక్కుల పై మాత్రం మాట్లాడలేదని కవిత ఎండగట్టారు. పార్లమెంటులో తెలంగాణను నరేంద్ర మోదీ అవమానం చేసినప్పుడు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సభలోనే ఉన్నా కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. ఇటువంటి రాహుల్ గాంధీ మనకు కావాలా లేదా కేసీఆర్ కావాలా అన్నది ప్రజలు ఆలోచించాలని ప్రశ్నించారు. తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆనాడు దీక్ష చేశారు. ఆంధ్ర సొమ్ములతో ఉద్యమ సమయంలో జరిగిన ఎన్నికల్లో మద్యం, డబ్బులను అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విచ్చలవిడిగా పంపిణీ చేయించారు. ఇదే కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తే కేసీఆర్‌ను ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకున్న విషయం వాస్తవం కాదా? 2009లో 11 రోజులు చావు నోట్లో తల పెట్టి సీఎం కేసీఆర్ సాధించుకొచ్చిన తెలంగాణని వెనక్కి తీసుకున్నటువంటి బలిదేవత ఇటలీ రాణి సోనియాగాంధీ అని ధ్వజమెత్తారు. బతుకమ్మ మీద గౌరమ్మ బదులు ఇంకేదో పెట్టుకుని పండగ చేసుకుంటామని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఆయన వయస్సు ఏంది? ఆయన మాట్లాడుతున్న మాటలు ఏంది? ఆయన స్థాయి, గౌరవం ఏంది? ఒక్క ఎన్నిక గెలవడానికి ఇంత దిగజారి మాట్లాడుతారా? ఇంత అవమానం చేస్తారా? ఉద్యమ సమయంలో నిర్బంధం ఉన్న కాలంలో ఆడబిడ్డలు సగర్వంగా ఆత్మ గౌరవానికి ప్రతీక అని నెత్తిమీద పెట్టుకుని మోసినటువంటి బతుకమ్మను అవమానించిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ జగిత్యాలలో ముచ్చట్లు చెప్పారు అని నిప్పులు చెరిగారు. దొరలు, ప్రజలు అంటూ రాహుల్ గాంధీ ఏమో మాట్లాడారని, అయితే మంథనిలో దొర అయిన శ్రీధర్ బాబును పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ అలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని కవిత విమర్శించారు. డీసీసీ అధ్యక్షుడు దళిత బిడ్డ కవ్వంపల్లి సత్యనారాయణకు మాట్లాడే అవకాశం ఉండదు. కానీ శ్రీధర్ బాబు మాత్రం మాట్లాడుతారని, రాహుల్ ప్రసంగాన్ని తర్జుమా చేయడానికి దళిత బిడ్డ అడ్డలూరి లక్ష్మణ్‌ను కాకుండా జీవన్ రెడ్డికి ఎలా అవకాశం ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ అని మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని స్పష్టం చేశారు. స్క్రిప్ట్ రైటర్‌ని మార్చుకోవాలని రాహుల్ గాంధీకి కవిత సూచించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి అంటున్నారని, ఈ వ్యాఖ్యలు చూస్తే జీవన్ రెడ్డికి సీనియారిటీ ఉంది కానీ సిన్సియారిటీ లేదన్నది అర్థమవుతోందని కవిత విమర్శించారు. 1937లో భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నిజాం ప్రభువులు షుగర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారని, అందులో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ నష్టాల ఊబిలో మునిగిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని ధ్వజమెత్తారు. 2002లో ఆ ఫ్యాక్టరీని తెలుగుదేశం పార్టీ అమ్మేసిందని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ చోద్యం చూసిందని అన్నారు. ఆ ఫ్యాక్టరీని కొన్న వ్యక్తి బీజేపీ మాజీ ఎంపీ అని, ఫ్యాక్టరీ ఆస్తులను తాకట్టు పెట్టి ఆ బీజేపీ నాయకుడు 150 కోట్ల రూపాయల మేర అప్పులు తీసుకున్నారని తెలిపారు. రైతులకు, కార్మికులకు ఆ ప్రైవేట్ యాజమాన్యం బకాయిలు ఎగ్గొట్టిపోతే బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 66 కోట్లు చెల్లించిందని, ఫ్యాక్టరీని పునరుద్ధరించడానికి 2015 లోనే రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని, దాంతో చెప్పా పెట్టకుండా ఆ బీజేపీ నాయకుడు లాకౌట్ ప్రకటించారని వివరించారు. ప్రస్తుతం ఈ అంశం కోర్టుల పరిధిలో ఉంది కాబట్టి ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడేది సీఎం కేసీఆర్ మాత్రమేనని, మిగతా వాళ్ళు కల్లిబొల్లి మాటలు చెబుతారని మండిపడ్డారు. న్యాయ సమస్యలు పుట్టించింది ఆ బీజేపీ నాయకుడే అని కవిత మండిపడ్డారు.

# నింగిలోకి దూసుకెళ్లిన టీవీ-డీ1

శ్రీహరికోట, అక్టోబర్ 21 (మనం న్యూస్): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు పడింది. ఇస్రో తొలి పరీక్ష 'టెస్ట్ వెహికిల్ అబార్ట్ మిషన్ టీవీ డీ1 ప్రయోగం విజయవంతమైంది. అంతరిక్షానికి వ్యోమగాములను పంపి.. తిరిగి సురక్షితంగా భూమిపైకి తెచ్చే క్రూ మాడ్యూల్‌ను వాహకనౌక ద్వారా ప్రయోగించి విజయవంతంగా పరీక్షించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ఉదయం 10 గంటలకు సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్ సురక్షితంగా పారాచూట్ల సాయంతో సముద్ర ఉపరితలంపై దిగింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల రెండుసార్లు వాయిదా పడిన ప్రయోగం చివరికి ఫలవంతమైంది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై సంతోషం వ్యక్తం చేసిన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్.. ఇక భవిష్యత్తు ప్రయోగాలపై దష్టి సారిస్తామని వెల్లడించారు. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు పెడింది. ఈ రోజు ఉదయం పది గంటలకు శ్రీహరికోటలోని షార్ నుంచి నింగిలోకి దూసుకెళ్లిన సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ క్రూ మాడ్యూల్ పారాచూట్‌ల సాయంతో సురక్షితంగా సముద్రంలో ల్యాండ్ అయ్యింది. టీవీ డీ1 పరీక్ష ద్వారా వ్యోమగాముల భద్రతకు సంబంధించిన వ్యవస్థ సమర్థతను ఇస్రో నిరంతరం విశ్లేషించనుంది. రాకెట్ నింగిలోకి బయల్దేరాక ఇస్రో శాస్త్రవేత్తలు అబార్ట్ సంకేతం పంపారు. దీంతో రాకెట్ పైభాగంలో క్రూ ఎస్కేప్ వ్యవస్థకు సంబంధించిన ఘన ఇంధన మోటార్లు ప్రజ్వరిల్లాయి. దాదాపు 12 కిలోమీటర్ల ఎత్తులో.. క్రూ ఎస్కేప్ వ్యవస్థను రాకెట్ నుంచి వేరు చేశాయి. 17 కిలోమీటర్ల ఎత్తులో క్రూ ఎస్కేప్ మాడ్యూల్, క్రూ మాడ్యూల్ పరస్పరం విడిపోయాయి. ఆ తర్వాత డ్రోగ్ పారాచూట్లు విచ్చుకున్నాయి. సెకనుకు 8.5 మీటర్ల వేగంతో క్రూ మాడ్యూల్ సురక్షితంగా బంగాళాఖాతంలోదిగింది. గగన్‌యాన్‌లో వ్యోమగాముల భద్రతకు సంబంధించి కీలకమైన ఈ సన్నాహాక ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ హర్షం వ్యక్తం చేశారు. టీవీ డీ1 ప్రయోగం విజయవంతమైందని ప్రకటిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రయోగం ఉద్దేశం గగన్‌యాన్‌లో వ్యోమగాములు తప్పించుకునే వ్యవస్థను పరీక్షించడం. క్రూ ఎస్కేప్ మాడ్యూల్, క్రూ మాడ్యూల్ వాహక నౌక నుంచి విజయవంతంగా విడిపోయాయి. దానికి సమాంతరంగా క్రూ మాడ్యూల్‌ను సురక్షితంగా కిందకి దించేలా పారాచూట్లు విచ్చుకున్నాయి. తర్వాత నిర్దేశించిన వేగంతో క్రూ మాడ్యూల్ బంగాళాఖాతంలో దిగింది. ఈ అంత సమాచారం మేం సేకరించాం. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం అంతా అనుకున్న ప్రకారమే పక్కాగా జరిగింది. గగన్‌యాన్ ప్రాజెక్ట్ తొలి పరీక్ష టెస్ట్ వెహికిల్ అబార్ట్ మిషన్ టీవీ డీ1 ప్రయోగాన్ని ఇస్రో ఉదయం 8 గంటలకే చేపట్టాల్సి ఉన్నా వాతావరణం అనుకూలించక వాయిదా పడింది. అనంతరం ఉదయం 8 గంటల 45 నిమిషాలకు ప్రయోగాన్ని



వాయిదా వేశారు. కానీ చివరి నిమిషంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయోగాన్ని నిలిపివేశారు. అనంతరం ఆ లోపాన్ని వేగంగా గుర్తించి సరిచేశారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు రెండోసారి ప్రయోగాన్ని చేపట్టగా అది విజయవంతమైంది. వ్యోమ నౌక తీసుకెళ్లిన క్రూ ఎస్కేప్ సిస్టమ్ బరువు 12.5 టన్నులు కాగా.. క్రూ మాడ్యూల్ బరువు 4.5 టన్నులు. వ్యోమగాములను 400 కిలోమీ టర్ల ఎత్తులోని దిగువ భూ కక్ష్యలోకి పంపించి 3 రోజుల పాటు అక్కడే ఉంచి తిరిగి సురక్షితంగా భూమికి తీసుకురావాలన్నది గగన్‌యాన్ ప్రాజెక్టు లక్ష్యం. 2025లో ఈ యాత్ర జరిగే అవకాశం ఉందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఆ దిశగా కొన్ని కీలక పరిజ్ఞానాలపై కొన్నే ళ్లుగా ఇస్రో కసరత్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని గగనతలంలో పరీక్షిస్తోంది. మొదటగా టీవీ-డీ1 పరీక్షను నిర్వహించింది. ఇందులో క్రూ ఎస్కేప్ సిస్టమ్ సమర్థత, క్రూ మాడ్యూల్ పనితీరు, వ్యోమనౌకను క్షేమంగా కిందకి తెచ్చే డీసలరేషన్ వ్యవస్థ పటిష్ఠతను పరిశీలించనుంది. సాగర జలాల్లో పడిన క్రూ మాడ్యూల్‌ను సేకరించి విశ్లేషిస్తోంది. మానవసహిత వ్యోమనౌకతో నింగిలోకి బయలుదేరిన వెంటనే రాకెట్‌లో ఏదైనా లోపం ఉత్పన్నమైనప్పుడు వ్యోమగాముల ప్రాణాలు ప్రమాదంలో పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో.. వారు కూర్చొనే క్రూ మాడ్యూల్‌ను రాకెట్ నుంచి వేరు చేసి, సురక్షితంగా కిందకి తీసుకురావాలి.

దీన్ని క్రూ ఎస్కేప్ సిస్టమ్ సీఈఎస్? అంటారు. ఇది ఒకరకంగా అత్య వసర ద్వారం లాంటింది. క్రూ ఎస్కేప్ వ్యవస్థ చాలా చురుగ్గా, మెరు పు వేగంతో పనిచేయాలని ఈ దిశగా క్రూ ఎస్కేప్ వ్యవస్థ కోసం క్విక్ రియాక్టింగ్ సాలిడ్ మోటార్లను అభివద్ధి చేశామని ఇస్రో తెలిపింది. ఇస్రో విజయవంతంగా పూర్తి చేసిన ప్రయోగంలో వాహకనౌక గమనం.. మానవ సహిత గగన్‌యాన్ యాత్రను పోలి ఉంటుంది. అది సెకనుకు 400 మీటర్ల వేగంతో దూసుకెళ్లింది. ఈ సారి దాదాపుగా పూర్తిస్థాయిలో సిద్ధమైన వ్యోమనౌకను పరీక్షించిన ఇస్రో దాని ఫలితాల ఆధారంగా ఇస్రో తదుపరి పరీక్షలకు సిద్ధమవుతోంది.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో క్లీన్ స్వీప్..

హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 12 గెలువబోతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మన ఇంట్లో పుట్టిన కూతరికి పెళ్లి చేయాలంటే ఎంతో ఆలోచిస్తాం.. ఇచ్చే వ్యక్తి మంచోడా..? కాదా..? అని ఆలోచిస్తాం అని కేటీఆర్ తెలిపారు. ఒకటికి పదిసార్లు చెడు వ్యసనాలు ఏమైనా ఉన్నాయా? అని ఆలోచిస్తాం. మనింటి అమ్మాయిని వేరే ఇంటికి ఇవ్వాలంటేనే పదిసార్లు ఆలోచించే మనం.. ఇంత కష్టపడి సాధించుకున్న ఈ రాష్ట్రాన్ని ఎవరి చేతుల పెట్టాలనేటప్పుడు ఆలో చించుకోవాల్నా..? వద్దా..? అని కేటీఆర్ అడిగారు.

కాంగ్రెస్, బిజెపిల తీరుతో విసిగిన అనేకమంది బిఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లు అన్నారు. వివిధ పార్టీల్లో ఇమడలేక, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఇందుకు పొన్నాల లక్ష్మయ్య, చెరుకు సుధాకర్‌ల ఆగమనమే నిదర్శనమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు కలిసి చెరుకు సుధాకర్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, చిరుమర్తి లింగయ్య, గాయకుడు ఏపూరి సోమన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.బీసీ నేతల విషయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ డాక్టర్ చెరుకు సుధాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఏ పదవీ లేకపోయినా భరించవచ్చు గానీ ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని భావించి రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఆర్థిక పరిపుష్టి కలిగిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని, మధుయాష్కీ వంటి బీసీల నేతల స్థాయిని తగ్గిస్తూ అవమానకరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్తున్న సామాజిక న్యాయం కేవలం రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ మాటల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సీట్లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చివరకు మోసం చేసిందని దుయ్యబట్టారు. బీసీలకు కేటాయించిన 12 సీట్లలో ఐదు చోట్ల ఎప్పుడూ కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. వీటిని పట్టుకుని బీసీలకు 12 సీట్లు ఇచ్చామంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెక్కిరింపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పొన్నాల లక్ష్మయ్య రాజీనామా సమయంలో రేవంత్‌రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు.



46 రోజుల పాటు కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలు శిక్ష అనుభవించిన చెరుకు సుధాకర్ సహా, జిట్టా బాలకృష్ణ, ఏపురు సోమన్న, హర్ దీప్ రెడ్డి లాంటి వాళ్ళు పార్టీలో చేరడం గొప్ప విషయం అని కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో గులాబీ జెండా ఎగురతదనే సంపూర్ణమైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్నవారి వద్ద కూడా చర్చ పెట్టండి. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో వివరించండి. అడ్వాన్స్‌గా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మంచి విజయం నల్లగొండ జిల్లాలో రావాలని కోరుకుంటున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## బీసీలకు 20 పైగా సీట్లు..

(మొదటిపేజీ తరువాయి)

పాటిస్తుందని స్పష్టం చేశారు. సీట్ల కేటాయింపులో మహిళలు, బిసిలకు పెద్ద పీట వేసిన ఘనత బీజేపీకి దక్కుతుందన్నారు. మహిళలకు సీట్ల విషయంలో బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో కవిత ధర్నాలు చేసింది కానీ.. మహిళలకు సీట్లు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి విడతలో బీసీలకు 20పైగా సీట్లు కేటాయిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీసీలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బీసీల సేవలు వాడుకుని వదిలేస్తున్నారని తెలిపారు. బీసీ సమాజం బీజేపీ వైపు చూస్తోందన్నారు. బీసీలకు పెద్దపీట వేస్తున్న పార్టీ బీజేపీనే అన్నారు. బీసీల కోసం అనేక సంక్షేమ పథకాలను బీజేపీ అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బీసీలను బానిసలుగా చూస్తున్నారని తెలిపారు. బీసీలకు బీజేపీ అవకాశం కల్పిస్తుందన్నారు. రాజా సింగ్ సస్పెన్షన్ పోటీ అంశాన్ని అధిష్టానం పరిశీలిస్తోందన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ కంటే ఎక్కువ స్థానాలు బీసీలకు బీజేపీ కేటాయిస్తుందని అన్నారు. ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులు, బీజేపీ కీలక నేతలు తెలంగాణ ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటారని తెలిపారు.

## కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తా..

హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్): కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్నట్లు గద్దర్ కుమార్తె వెన్నెల తెలిపారు. టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తా.. లేకున్నా ప్రచారం చేస్తానన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తన తల్లితో కలిసి వెన్నెల మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్నాను. కానీ టికెట్ ఇవ్వకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేస్తా. ఎన్నికల్లో పోటీ చేయడానికి మేం సిద్దంగా ఉన్నాం. కొన్ని రోజులుగా నా పేరు మీడియాలో వస్తోంది. రాజకీయాల్లోకి రమ్మని చాలా మంది నాపై ఒత్తిడి చేస్తున్నారు. నాకు కాంగ్రెస్ అవకాశం ఇస్తే పోటీ చేస్తాను. మాలో ప్రజల కోసం కొట్లాడాలనే ఫైటింగ్ స్పిరిట్ ఉంది. కంటోన్మెంట్ సీటు ఇస్తే అక్కడి కాంగ్రెస్ నాయకులను కలుపుకొని పని చేస్తా. మా నాన్న చివర్లో కాంగ్రెస్‌కి సపోర్ట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని గద్దర్ అన్నారు. ఓడిపోయినా సరే ఎన్నికల్లో పోటీ చేస్తానని గద్దర్ ప్రకటించారు. నాన్న ఆశయాన్ని నెరవేర్చడానికే రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నా. గద్దర్ జీవితాంతం సమసమాజం కోసం తపన పడ్డారు. భారత రాజ్యాంగాన్ని అమలు పరచాలని గద్దర్ కోరుకునేవారు. రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తామని కాంగ్రెస్ అంటోంది కాబట్టే కాంగ్రెస్‌కి మా మద్దతని వెన్నెల ప్రకటించారు. నా బిడ్డకి టికెట్ ఇస్తామని కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు మీడియాలో వస్తోంది. నా బిడ్డకి టికెట్ ఇస్తే ఆమె తరపున ప్రచారం చేస్తా. నా బిడ్డకి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కోరుతున్నానని గద్దర్ భార్య విమల విజ్ఞప్తి చేశారు.

## నేడు సద్దుల బతుకమ్మ..

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు.

**ట్రాఫిక్ మళ్లింపులు ఇలా..**

తెలుగుతల్లి ఫ్లై ఓవర్, కర్బాలా మైదాన్ వైపు నుంచి వచ్చే వాహనాలకు ట్యాంక్‌బండ్ మీదుగా మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అనుమతి లేదు.

సికింద్రాబాద్ నుంచి ట్యాంక్‌బండ్‌పైకి వచ్చే వాహనాలను కర్బాలా మైదాన్ వద్ద బైబిల్ హౌస్ మీదుగా తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వైపు మళ్లిస్తారు.

ఇక్బాల్ మినార్ నుంచి వచ్చే వాహనాలను, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వైపు మళ్లిస్తారు.

పంజాగుట్ట, రాజ్‌భవన్ రోడ్డులో నుంచి ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మీదుగా వచ్చే వాహనాలను నెక్లెస్ రోటరీ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఐమాక్స్ రూట్లోకి మళ్లిస్తారు.

నల్లగుట్ట నుంచి బుద్ధభవన్ వైపు అనుమతి లేదు. నల్లగుట్ట క్రాస్రోడ్డు వద్ద రాణిగంజ్, నెక్లెస్ రోడ్డు వైపు ఈ వాహనాలను మళ్లిస్తారు.

హిమాయత్‌నగర్, బషీర్బాగ్, అంబేద్కర్ విగ్రహం వైపు నుంచి ట్యాంక్బండ్‌కి అనుమతి లేదు. ఈ వాహనాలు ఇక్బాల్ మినార్ వైపు వెళ్లి యూ టర్న్ తీసుకొని తెలుగు తల్లి జంక్షన్, తెలుగు తల్లి ఫ్లై ఓవ్ర నుంచి వెళ్లాలి.

సికింద్రాబాద్ వచ్చే వాహనాలను అప్పర్ ట్యాంక్బండ్ పైకి అనుమతించరు. ఆ వాహనాలను డీబీఆర్ మిల్స్ వద్ద కట్టమైసమ్మ ఆలయం, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వైపు మళ్లిస్తారు.

ముషీరాబాద్ నుంచీ ట్యాంక్బండ్ వైపు వచ్చే వాహనాలను కవాడిగూడ క్రాస్రోడ్డు వద్ద మళ్లిస్తారు.

ఇతర జిల్లాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను జేబీఎస్ స్వీకార్-ఉపకార్ వద్ద మళ్లిస్తారు. సిటీ బస్సులను కర్బాలా మైదాన్ వద్ద మళ్లిస్తారు.

బతుకమ్మ వేడుకలకు వచ్చే వారికి స్నో వరల్డ్, ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ గార్డెన్ పక్కనే ఉన్న మీ కోసం పార్కింగ్ ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

## విద్యుత్ షాక్‌తో గేదెల మృతి



మెట్ పల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్): విద్యుత్ షాక్ తగిలి రెండు గేదెలు మృత్యువాతపడ్డ ఘటన జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక సాయిబాబా దేవాలయ సమీపంలో పట్టణానికి చెందిన ఒక వ్యక్తి వ్యవసాయ మోటార్‌కు చెందిన విద్యుత్ తీగను నిర్లక్ష్యంగా వదిలేయడంతో అక్కడే గడ్డి మేస్తున్న నీరటి రవీందర్, బూరం మోహన్‌లకు చెందిన గేదెలు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ ఒక్కొక్కటి లక్షపై చిలుకే ఉంటుందని పశు వైద్య సంచాలకులు తెలిపారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా చండీ హోమం

- బాలత్రిపురా సుందరి అవతారంలో అమ్మవారు



జమ్మికుంట, అక్టోబర్ 21, (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. వేద పండితులు కిశోరాచార్యులు, ప్రసాదాచార్యులు,హర్ష ఆచార్యుల వేద మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా విశేష పూజలు జరిపారు. దుర్గాదేవి అమ్మవారు శనివారం బాలత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు కౌన్సిలర్లు, కాలనీవాసులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట, అక్టోబర్ 21, (మనం న్యూస్): సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సంబరాల్లో పాల్గొనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దిడ్డి రామ్మోహన్, భోగం వెంకటేష్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో

- ఘనంగా ముగిసిన దుర్గా నవరాత్రి స్పెషల్ చెస్ టోర్నమెంట్



కరీంనగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): హోమియోపతి సైకాలజిస్ట్ డాక్టర్ సంగమ మానస సహకారంతో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి స్పెషల్ టోర్నమెంట్ పేరుతో వినూత్న పద్ధతిలో సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కరీంనగర్ కమాన్ చౌరస్తాలో చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వందల మంది క్రీడాకారులు చదరంగ పోటీలలో తలపడగ వాహన దారులూ ఆసక్తిగా ఆలకించారు. రెండో రోజులుగా రాత్రి 10 గంటల వరకు జరిగిన ఈ టోర్నమెంట్ కు అతిథులుగా మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్‌లు లెక్కల వేణుగోపాల్, కమల్ సింగ్ జీత్ కౌర్, మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి, కమాన్ యూత్ మెంబర్ డాక్టర్ సత్యనారాయణలు విచ్చేసి క్రీడాకారుల ఆటను వీక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ సంగమ మానస, జీనియస్ చెస్ అకాడమి డైరెక్టర్లు కంకటి అనూప్ కుమార్, కంకటి కనకయ్య, ఇంపాక్ట్ ఫౌండేషన్ అడ్వైజర్ అనిత మాట్లాడుతూ సాయంత్రం నుండి రాత్రి వరకు క్రీడాకారులు కనపడటం వాహనదారులు ఆసక్తితో తిలకించడం తద్వారా ప్రజలందరిలో చదరంగం ఆట పట్ల ఆసక్తిని అవగాహనను పెంపొందించినట్లు అవుతుందని తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాలలో సుమారుగా 40 మందికి పైగా క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సృజన్, సతీష్ బాబు, కుమార్, జగన్, క్రీడాకారులు పాల్గొన్నారు

# పోలీసు అమర వీరులకు ఘన నివాళి



సిరిసిల్ల, అక్టోబర్ 21, (మనం న్యూస్): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశం కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులకు శనివారం ఘనంగా ఫ్లాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు హాజరై చందుర్తి మండలం లింగంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అధికారులు అమర వీరుల కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీస్ అమర వీరుల త్యాగ నిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సామరస్యమన్నారు. పోలీస్ అమర వీరుల త్యాగం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల సంరక్షణ కోసం ఏర్పడ్డదే పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల రక్షణ మొదలైన అనేక సందర్భాల్లో పోలీస్ వ్యవస్థ కీలకంగా పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా వుంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికీ చేరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, పోలీస్ అధికారులు, అమరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరైంది కాదు

- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరోపణ



మంథని, అక్టోబర్ 21, మనం న్యూస్ : రాహుల్ గాంధీ పర్యటనను జీర్ణించుకోలేని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీపై, రాహుల్ గాంధీపై అడ్డగోలుగా విమర్శలు చేయడం సరైంది కాదని పీసీసీ ఎలక్షన్ కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు శశిభూషణ్ కాచే,ఎంపీపీ కొండ శంకర్ ఆరోపించారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు పిలుపుమేరకు మంథని నియోజకవర్గంలో 70 కిలోమీటర్ల పరిధిలో రాహుల్‌గాంధీ పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. రాహుల్ గాంధీ రాబోయే రోజుల్లో దేశానికి ఒక ఆశాజ్యోతి అని భారత్ జోడో యాత్ర ద్వారా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నడకతో పాదయాత్ర చేపట్టి ఒక పర్ణితిగా చెందిన నాయకుడిగా దేశ భవిష్యత్తు కోసం పాటుపడే గొప్ప వ్యక్తిగా రాహుల్‌గాంధీ ఉన్నారని, అటువంటి వ్యక్తిపై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదున్నారు. పీవీ నరసింహారావును కాంగ్రెస్ నాయకులు,రాహుల్ గాంధీ విస్మరించరని ఆనడంలో నిజం లేదన్నారు. పీవీ నరసింహారావు అవునన్నా కాదన్నా కాంగ్రెస్ నాయకుడని, భూ సంఘ సంస్కర్తని,వారు ఆయన సేవలను కొనియాడారు. పీవీ నరసింహారావు చేపట్టిన భూ సంస్కరణ,ఆర్థిక సంస్కరణలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు అవుతున్నాయా అని వారు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ఏ పార్టీ అయినా మహానుభావుల విగ్రహాలకు పూలదండలు వేస్తుందా అని తెలుసుకొని మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ అడుగడుగునా ఎన్నికల నియామవాళిని హైదరాబాద్ నుండి మొదలుకొని గ్రామ గ్రామాన అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. అధికరుల ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా విమర్శలు ఉండాలి కానీ అసంబద్ధంగా ఉండకూడదన్నారు. ఎన్నికల కోడ్ ఉందన్న విషయం మర్చిపోయి విగ్రహాలకు పూలమాలలు వేయలేదనడం సక్రమమైన విమర్శ కాదన్నారు. ఏ పార్టీలో కొనసాగిన ఆ పార్టీలో సక్రమంగా పనిచేస్తామన్నారు. కింది స్థాయి వారితో విమర్శలు చేయిస్తే,మేము ప్రతి దానికి ఆధారాలతో చూపెడుతూ జవాబు ఇవ్వవలసి వస్తుందన్నారు. విష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించవలసిన బాధ్యత ఎన్నికలను నిర్వహించవలసిన బాధ్యత ఎన్నికల అదికారులపై ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిత శంకర్,జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న, పట్టణ అధ్యక్షులు పోలు శివ,వైస్ ఎంపీపీ స్వరూప్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్,పెంటరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆదేశాల మేరకు 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఫోల్స్ ఏర్పాటు

- మాట నిలబెట్టుకున్న సర్పంచ్



రామగిరి, అక్టోబర్ 21, మనం న్యూస్ : సర్పంచ్ అల్లం పద్మా తిరుపతి ఆదేశాల మేరకు కరెంటు పోల్స్ లేని కొత్తగా ఏర్పాటు అయినా ప్లాట్ లలో 25 కెవి ట్రాన్స్ఫారం పోల్స్ ఏర్పాటు చేసి కరెంటు కష్టాలు తీర్చడం జరిగిందని తెలిపారు. రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల వకిల్ పల్లె కొత్త ప్లాట్స్‌లలో ప్లాట్స్ ఏర్పాటు చేసినప్పటి నుండి కరెంట్ సదుపాయం యాజమన్యాం ఏర్పాటు చేయలేదు. ఇట్టి విషయాన్ని స్తనికులంతా కలిసి స్థానిక సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి నీ కోరగా వెంటనే సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం సర్పంచ్ సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో వకి ల్ పల్లెలోని ప్లాట్లను పరిశీలించి ప్లాట్స్ లలో పేరుకుపోయి ఉన్న ము ళ్ళ పొదలు జేసిబి ద్వారా తొలగించి సుమారు 55 కరెంట్ పోల్స్,25 కేవీ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న సర్పంచ్‌కు స్థానికులు ప్రత్యేక ధన్యవా దాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్‌రెడ్డి, సబ్ ఇంజినీర్ సతీష్, లైన్ మెన్ సదనాందం, జేఎల్ఎం ప్రభాకర్, ఉడుత కొమురయ్య, ఇజ్జగిరి ప్రతాప్, ఎండీ అహ్మద్ పాషా, కాలనీ వాసులు తదిత రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

- కేసీఆర్ మేనిఫెస్టో ప్రతి గుండెను తాకుతుంది
- ప్రతి ఇంటికి సంక్షేమం అందే దిశగా రూపకల్పన
- చిన్న ఓదాల సర్పంచ్ ఎడ్ల పద్మ బాబు



మంథని, అక్టోబర్ 21, మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేని ఫేస్టో ప్రతి గుండెను తాకుతుందని,ప్రతి ఇంటికి సంక్షేమం అందే దిశగా రూపకలప్పన చేశారని సర్పంచ్ ఎడ్ల పద్మ బాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు మోతుకు సమ్మయ్య అన్నారు. మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల పద్మ బాబు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మోతుకు సమ్మయ్య, వార్డు సభ్యులు వేముల రాజేందర్,భాషవేణి సుగుణ మల్లేష్, నాయకులు చీపురిశెట్టి సమ్మయ్య, వేముల లక్ష్మయ్యలతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం



- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధు

మంథని, అక్టోబర్ 21, మనం న్యూస్: మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్,బిజేపి శ్రేణులు బిఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని,ముత్తారం,మల్హార్,కాటారం మండలాలకు చెందిన పలువురు సుమారు 30 మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి,ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మధన్న గెలుపు ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 23న దసరా, 24న దుర్గామాత నిమజ్జనం

- విశ్వహిందూ పరిషత్

కరీంనగర్, అక్టోబర్ 23, (మనం న్యూస్): విజయదశమి పర్వదినాన్ని ఈ నెల 23న, శ్రీ దుర్గామాత నిమజ్జనాన్ని ఈ నెల 24వ తేదీన నిర్వహించుకోవాలని విశ్వహిందూ పరిషత్ ప్రకటించింది. ప్రముఖ వేద పండితులు మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ, నెమలికొండ రమణాచార్యులు పేర్కొన్న విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అదే రోజుల్లో పర్వదినాలను జరుపుకుంటున్నట్లు విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు ఎనగంటి మధుసూధన్‌రావు, గోరక్ష విభాగ్ ప్రముఖ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిముల విద్యాసాగర్, నగర అధ్యక్షులు రమేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. 24న నిమజ్జనం జరిపేందుకు అధికార యంత్రాంగం కూడా తగిన ఏర్పాట్లను కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆశ్వీజ శుద్ధ పాడ్యమీ ఆదివారం 15వ తేదీన ఆరంభమైన శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయాల్లో మంటపాల్లో తొమ్మిది రోజుల పాటు ఉదయం, సాయంత్రం అత్యంత వైభవంగా పూజలు నిర్వహించుకుని 24వ తేదీ మంగళవారం ఏకాదశీ పర్వదినమున శ్రీ దుర్గా మాతకు మంగళవాయిద్యాలు, మంగళహారతులు, భజన సంకీర్తనలతో నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని వారు సూచించారు.

## రసమయిపై పాట చిత్రీకరణ



తిమ్మాపూర్, అక్టోబర్ 21 (మనం న్యూస్): మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీద అభిమానంతో మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఆడియో సాంగ్, పోస్టర్ ను శనివారం తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్‌ను ఎమ్మెల్యే రసమయి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్య క్షులు జివి. రామకృష్ణారావు, మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, ఇల్లంతకుంట జెడ్పీటీసి సభ్యులు సిద్ధం వేణు, మల్లాపూర్ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు, నాయకులు నార్ల అశోక్, గుర్రం జగదీష్, వంగల శ్రీనివాస్ రెడ్డి, బూడిద కిషోర్, గుంటి వెంకటేష్, కోలిపాక కిర ణ్, కోలిపక శ్యామ్, సుదగొని సదయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

జ్యోతినగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఎన్టిపిసి సమీపంలోని న్యూ పీకే రామయ్య కాలనీకి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బి ఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకం టి చందర్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు ఎన్వీ రమణ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, పార్టీ నాయకులు మాదాసు రామమూర్తి, పర్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరిన వారిలో వేముల కొంరయ్య, నీలవేన శ్రీనివాస్, సిద్దూ యాదవ్, మేకల పోశం, సంతోష్, పుష్పలత, లలిత, రాజేశ్వరి, మహలక్ష్మి, సలీమా తదిత రులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు సర్వం సిద్ధం

- పూల వ్యాపారులతో సందడిగా మారిన మంథని



మంథ ని, అక్టోబర్ 21, మనం న్యూస్ : తెలంగాణలోని ఆడపడుచులకు అతి పెద్ద పండుగ అయిన సద్దుల బతుకమ్మ పండుగను మంథని నియోజకవర్గం ముస్తాబయింది. తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు పిల్లాపాపలతో ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన పూల వ్యాపారులతో మంథని పట్టణంలోని అంబేద్కర్,గాంధీ,సాకలి ఐలమ్మ చౌకలు సందడిగా మారింది.

# పోలీసు అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- సిపి రెమా రాజేశ్వరి
- ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, అక్టోబర్ 21, (మనం న్యూస్): పోలీస్ అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. శనివారం రామగుండం కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన189 మంది అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ, వారి జ్ఞాపకార్థం, వారి ఆత్మకు



శాంతి చేకూరాలని ఆశిస్తూ నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, కుటుం బాల సంక్షే మం, ఆర్థిక పరమైన ప్రయోజనాలను లభిం పచే యడం, వారి పిల్లలకు ఎడ్యుకేషన్, ఉ ద్యోగ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖ ని ఏసీపీ తుల శ్రీని వాస్ రావు, టాస్క్ ఫో ర్స్ ఏసీపీ మల్లారెడ్డి, సైబర్ క్రైమ్ ఏసీపీ రా జేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ ఏఆర్ మల్లికార్జున్, ఇ న్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, రిజర్వ్డ్ ఇన్స్పెక్టర్స్, రామగుండము పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం, ఎఒ నాగమణి, సిసిమ నోజ్ కుమార్, ఎఆర్, సివిల్ పోలీసు సిబ్బంది, అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి స్వగృహంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



వీణవంక, అక్టోబర్ 21, (మనంన్యూస్): వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ,హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి స్వగృహంలో కౌశిక్‌రెడ్డి సతీమణి పాడి శాలినీరెడ్డి నియోజకవర్గ మహిళా ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రకృతిలో విరబూసే రకరకాల రం గురంగుల పూలతో బతుకమ్మ ను పేర్చి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాలినీరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలతో మమేకమై పండుగ వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తీరొక్క పూవుతో బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరమ్మను పెట్టి బతుకమ్మలను ఒక దగ్గర పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ మహిళలందరూ కలిసి ఆటపాటలతోపండుగను జరుపుకోవడం మహిళలకు ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ అంటేనే చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిలో ఓ కొత్త ఉత్సాహం కలుగుతుందని అన్నారు. నేడు సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, హుజురాబాద్ ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్, కొయ్యడ శ్రీదేవి కమలాకర్, మహిళలు రాణి మహేందర్‌గౌడ్, పొనగంటి విజయలక్ష్మి మల్లయ్య, నీల లక్ష్మి,రాజేశ్వరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యారన్ సబ్సిడీ విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ

- పవర్‌లూమ్ కార్మికుల ఆందోళన



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 21, (మనం న్యూస్): బతుకమ్మ చీరల సబ్సిడీ చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పవర్ లూమ్ కార్మికులు స్థానిక జౌళి శాఖ కార్యాలయం వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్ మాట్లాడుతూ యజమానులకు బతుకమ్మ చీరల డబ్బులను విడుదల చేసిన ప్రభుత్వం, కార్మికులకు రావలసిన సబ్సిడీ డబ్బులను అందించడంలో వివక్ష చూపిస్తోందన్నారు. సబ్సిడీ డబ్బులకు సంబంధించిన లెక్కలన్నీ మూడు మాసాల క్రితమే హైదరాబాద్ టెస్కో కార్యాలయంకు పంపించినప్పటికీ కార్మికులకు అందించకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. సబ్సిడీ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేస్తామని గత నెల రోజుల క్రితమే జౌళి శాఖ అధికారులు ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అతీగతీ లేదని వ్యాఖ్యానించారు. కార్మికుల పట్ల ప్రభుత్వం కొనసాగిస్తున్న నిర్లక్ష్య వైఖరికి పవర్‌లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సమాధానమివ్వాలని రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం లోగా కార్మికులు ఖాతాల్లో డబ్బులు జమ చేయకుంటే నిరాహార దీక్షలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ, పట్టణ అధ్యక్షులు నక్క దేవదాస్, జిల్లా ఉపాధ్యక్షులు సబ్బని చంద్రకాంత్, సహాయ కార్యదర్శి కంది మల్లేశం, నాయకులు మోరా తిరుపతి, రామచంద్రం, కందుకూరి రమేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎసిపి మాధవి

కరీంనగర్, అక్టోబర్ 21 (మనం న్యూస్): స్థానిక హిందూపురి కాలనీ దుర్గామాత మండపం వద్ద నిర్వహిస్తోన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సిసిఎస్ ఎసిపి మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండిత రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరక్షా ప్రముఖు ఊట్కూరి మంజుల భార్గవి రాధాకృష్ణారెడ్డి, ఏసీపీ మాధవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి మహిపాల్ రెడ్డి, శ్వేతా శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గంప సత్యానారాయణ రెడ్డి, ముకుంద రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నారాయణ రెడ్డిగ, శ్రీనివాస్ రెడ్డి, రంగు మహేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, అరవింద్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదవర్గాలకు మేలు చేసేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో

- గొప్ప ఆలోచనతో సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తుండు
- గడపగడపకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలే
- ఎమ్మెల్యేగా పుట్ట మధు గెలుపుకోసం సమిష్టిగా పనిచేయాలి
- రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు మ్యాదరబోయిన కుమార్ : సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు : ఎంపీటీసీ ధర్మల రాజసంపత్



రామగిరి,అక్టోబర్ 21, మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో పార్ల ఎన్నికల మేనీఫెస్టోన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్‌రావు ఆధ్వర్యంలో శనివారం పూజలు నిర్వహించారు. రామాలయ పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటా మానిఫేస్టోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చని అనేక పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు. ప్రజాసంక్షేమం కోసం ప్రజలకు ఉపయోగపడే రీతిలో గొప్పగా ఆలోచన చేసే సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయంటేనే పథకాలు, హామీలు ఇచ్చే సంస్కృతి బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఈనాడు కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు, పించన్‌లతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎవరూ ఊహించని రీతిలో పథకాలకు రూపకల్పన చేసి ప్రవేశపెట్టడం కేసీఆర్ కే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథనిలో ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ ఉంటేనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. నాలుగేండ్ల కాలంలోనే ఎమ్మెల్యేగా పుట్ట మధు అనేక సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ ఫలాలను అందించారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ప్రతి కార్యకర్త,నాయకులు సమిష్టిగా పనిచేయాలని, బిఆర్ఎస్ ఎన్నిక్ల మేనీఫేస్టోను గడపగడపకు తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యేగా పుట్ట మధు భారీ మెజార్టీతో గెలిపించుకుని మంథని గడ్డపై జెండా ఎగరవేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి, దామెరా శ్రీనివాస్, వార్డ్ సభ్యులు ఉడుత శంకర్, కొవ్వూరి సురేష్, వేగోలపు మల్లగౌడ్, సందవేన కుమార్, కొప్పుల రవీందర్‌రావు, బర్ల శ్రీకాంత్, మన్నాల రాహుల్, ముడుసు భారతి, కేశవన మల్లేష్, జక్కుల చందన్, కేక్కేర్ల మోహన్, మాజీఎంపీటీసీ మద్దెల ఓదెల, సింగరవేన రవి, ముడుసు రమేష్, బోగే సతీష్, దాసరి మల్లి, కొండు వేణు మాధవ్, దాంక సదిమ్, ఓరం అనిల్ వర్మ, బెజ్జాల రాములు, బెజ్జల బానయ్య, మల్లేష్, ఓం ప్రకాష్, మద్దెల జగదీష్, కండె రాజేందర్, బెజ్జాల శివప్రసాద్, అరవింద్, సంజీవ్, మన్నల శ్రీధర్, ఉడుత అనిల్, కట్టెకోల మహేష్, ముక్కెర అక్షయ్, ముష్కె అశోక్, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ఆశీర్వదించండి

- వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్



వేములవాడ, అక్టోబర్ 21, (మనం న్యూస్): నమ్ముకున్న ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించుకుని ఈ ప్రాంత అభివృద్ధికి పాటుడాలనివేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని హరిమల ఫంక్షన్ హాల్లో ముస్లిం, మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఎన్నికలు ఉన్నాయి కాబట్టే అధికారం కోసం కొంత మంది నాయకులు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని తెలిపారు.అపద సమయంలో జనంలో వుండే నాయకుడు కావాలా,నగరంలో వుండే నాయకుడు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుందన్నారు.ఒక్క అవకాశం ఇచ్చి ప్రజల ఋణం తీర్చుకునే అవకాశం గొప్ప కల్పించాలని కోరారు.డబుల్ బెడ్ రూమ్, కుట్టు మిషన్లు, గృహలక్ష్మి,లక్ష రూపాయల బ్యాంకు లోన్ వంటి స్కీంలు మైనార్టీ ప్రజా ప్రతినిధులకే తప్పా పేద మైనార్టీ ప్రజలకు మాత్రం దక్కలేదన్నారు. మైనార్టీ సోదర, సోదరీమణులు తనపై అభిమానంతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తే కొంత మంది బిఆర్ఎస్ నాయకులు సమావేశానికి వెళ్లవద్దని ఇంటింటికి తిరిగి బెదిరింపులకు గురి చేశారని అవేదన వ్యక్తం చేశారు. ఎవరి బెదిరింపులకు భయపడకుండా పెద్దఎత్తున సమావేశంలో పాల్గొన్న మైనార్టీలకు ఎల్లవేళలా సేవ చేసుకుంటానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,మైనార్టీల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు సాబీర్, రజాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మాజీ ఎంపిపి రంగు వెంకటేష, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదర సోదరిమనులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంపిణీ కేంద్రాలకు ఈవిఎంల తరలింపునకు ఏర్పాట్లు పూర్తి

- కరీంనగర్ కలెక్టర్ గోపి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 21, (మనం న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు కేటాయించిన ఈవియంల తరలింపుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈవియం గోడౌన్ నుండి నాలుగు నియోజక వర్గాల కొరక ఏర్పాటు చేసిన పంపిణి కేంద్రాలకు ఈవియం, సియు, వివిపాట్ ల తరలింపు కొరకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్ లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోగా, శనివారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవియం గోడౌన్ తెరిచి ర్యాండమైజేషన్ ప్రకారం ఓటింగ్ యంత్రాలను సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆ తరువాత నియోజకవర్గాల వారిగా హుజురాబాద్ నియోజక వర్గంలోని జూనియర్ కళాశాల, చొప్పదండి, కరీంనగర్ లకు చెందినవి ఎస్సారార్ కళాశాల, మానకొండూర్ నియోజక వర్గానికి చెందినవి ఉజ్వల పార్క్ వద్ద గల పాలిటెక్నిక్ కళాశాల



ల్లో ఏర్పాటు చేసుకున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరలించి భద్రపరచడం జరుగుతుందని, ఆ తరువాత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అబ్జర్వర్ పర్యవేక్షణలో రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఇంచార్జ్ డిఆర్ఓ పవన్ కుమార్, బిజెపి ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎం.మోహన చారి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిది ఎస్.శ్రీనివాస్, బి.ఎస్.పి అనిల్ కుమార్‌ఎం ఐ.ఎం. అబ్బాస్ సమిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గంజి జైపాల్ రెడ్డి



వేములవాడ, అక్టోబర్ 21, (మనం న్యూస్) : వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంజి జైపాల్ రెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ జైపాల్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తన శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయలేదని అవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని,ఈసారి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పి కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం తధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య కనికరపు రాకేష్ కోలకాని రాజు వస్తాది కృష్ణ గుర్రం తిరుపతి, మూల కిషోర్, కోయల్ కార్ మస్తాన్, తంగేళ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామలీల వేడుకలు ముస్తాబవుతున్న రాణి రుద్రమదేవి స్టేడియం



రామగిరి, అక్టోబర్ 21, మనం న్యూస్ : దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి యేటా నిర్వహించే రామలీల వేడుకలకు సెంటినరీకాలని రాణిరుద్రమదేవి స్టేడియం ముస్తాబవుతోంది. ప్రతి ఏడు లాగే ఈ సందర్భంగా బిఆర్ఎస్,టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడానికి రామలీల పనులు చురుగ్గా సాగుతున్నాయి. దసరా రోజు రాత్రి 7 గంటలకు జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో రావణ వధతో పాటు నాగసర్పాలు,మల్లె పందిరి, బాంబుల చెట్టు,విజిల్ పందిరి,రాకెట్ల మోతతో సెంటినరీకాలనీ పరిసర ప్రాంత ప్రజలకు ఆహ్లాదం పంచనున్నారు. ఈ వేడుకలను తిలకించిడానికి రామగిరి,కమాన్‌పూర్,మంథని మండలాల నుండి సుమారు 6 వేల మంది నుండి 8 వేల మంది వరకు ప్రతి యేటా హాజరవుతుండగా ఎన్నికల వేళ కావడంతో ఈ సంవవత్సరం సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఆహుతలందరు వేడుకలను తిలకించిడానికి నిర్వాహకులు రెండు రోజులుగా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

## రోజు రోజుకు పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ

- శనివారం ఎలిగేడు మండలం శివపల్లి విజ్జన్న నివాసంలో



కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 21, మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండలం, వెన్నంపల్లి గ్రామానికి చెందిన యువకులు మేడి రాజు, దాసరి సందీప్, ఏరవెల్లి సది, కాసారపు రాజు, కాసారపు అనిల్, కలవేన రవి, కలవేన నాగరాజు, కలవేన అజయ్, నల్లతీగల రవి, నిమ్మతి రాజు కుమార్, ముస్కె అజయ్,గోస్కుల రాజు,మేడి రవీందర్, జనగాం పైడి సాగర్ల సంజీవ్, అంకం శ్రీకాంత్,మేడి వెంకటేష్,కలవేన మహేందర్, వెళ్తూరి శ్రీరామ్,ముష్క గణేష్, చిర్లవంచ నాగరాజు, పావునూరి సాయికుమార్, మాష్క కుమార్, కలవేన సతీష్, ఏరవెల్లి రఘు, పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి వీడ్కోలు



రామగిరి, అక్టోబర్ 21, మనం న్యూస్ : తెలంగాణ మం థని నియోజకవర్గ పర్యటనకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రా హుల్‌గాంధీకి విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికిన మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే, పార్టీ సభ్యులు,ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మంథని ఎమ్మెల్యే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిల్ల శ్రీధర్‌బాబు,మంథని బ్లాక్ కాంగ్రెస్ అ. ద్యక్షులు తోట్ల తిరుపతియాదవ్, కమాన్‌పూర్ మండల కన్వీనర్ ఎస్ ఎస్ అన్వర్, నాగేపల్లి మాజీ సర్పంచ్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజేష్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు




చిగురుమామిడి, అక్టోబర్ 21, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అందె పరుశురాములు, ఇందుర్తి మాజీ ఎంపిటిసి సభ్యులు ఆకుల మొగిలి, కుట్ల చంద్రయ్యలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సమాచారం అందించాలని సూచించారు.

## ఘనంగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

- అన్నపూర్ణ అలంకరణలో అమ్మవారు



కరీంనగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గామాత నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడవరోజైనా శనివారం అమ్మవారు అన్నపూర్ణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుషష్ట్యుపచార పూజ, చండీహోమం, కుంకుమ పూజలు, కన్యాసువాసినీ పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపంలో అన్నదానం



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 21, (మనం న్యూస్): రుద్రవరం పట్టణంలోని శివాజీ నగర్‌లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో శనివారం నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేద పండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ అసోసియేషన్ సభ్యులు భూసారపు శంకర్, భూసారపు వెంకటేశ్వర్లు, కరాటే బాబురావు, విజయ్, రాజీవ్, బాబురావు, కనకయ్య, రాకేష్, రమేష్, సాయి కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రౌడీయిజంతో రాజకీయాలు సాగిస్తున్నారు

- బిజెపి నాయకులు రాకేష్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రౌడీయింతో రాజకీయాలు సాగిస్తున్నారని బిజెపి నాయకులు రాకేష్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఆలూర్ మండలం మీర్ధపల్లి ,రాంపూర్ గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుతుతూ బిజెపిని గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. అంతకు ముందు బీజేపీ నాయకులతో కలిసి గ్రామంలో అడుగుపెట్టిన రాకేష్ రెడ్డికి ప్రజలు డప్పు వాయిద్యాలు తో ఘన స్వాగతం పలికారు. గ్రామ మహిళలు వివిధ కులసంఘాల మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అవినీతికి, బెదిరింపులకు ఎవరు భయపడకూడదన్నారు. అవినీతికి కేరాఫ్ ఆర్మూర్ ఎమ్మెల్యే అని ఇక ముందు తన వాళ్లకు బెదిరింపులు చేసినట్లు అయితే ఉరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల బిజెపి అధ్యక్షుడు గిరీష్, ఆర్మూర్ రూరల్ బీజేపీ అధ్యక్షుడు రోహిత్, అసెంబ్లి కన్వీనర్ పాలెప్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు
- కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



కొమరం భీమ్ ఆసిఫాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక అని కలెక్టర్ బోర్కడ హేమంత్ సహదేవరావు అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల స్వీప్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని మహిళా సాధికారిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో ఆయన సతీమణి రేవతి, కూతురు ముక్తతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతిక అని అన్నారు. మహిళల సాధికారిత సాధ్యం కావాలంటే ఇంకా అభివృద్ధి చెందాలన్నారు. ఇప్పటికే ఎన్నో రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని రానున్న నవంబర్ 30న ప్రతి మహిళ తన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరి ఇంట్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పూలను పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణకు ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సావిత్రి డిటిడిఓ రమాదేవి వివిధ శాఖల అధికారులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





నిజామాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, యావత్తు సమాజం వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, ఎంతో విలువైన ప్రాణాలు కోల్పోయిన అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని సూచించారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్‌తో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైతే శాంతిభద్రతలు నెలకొని ఉంటాయో, ఆ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందాలంటే శాంతిభద్రతలు సజావుగా ఉన్నప్పుడే సాధ్యపడుతుందని అన్నారు. ఈ దిశగా అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అనన్యసామాన్యమైనవని కొనియాడారు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ఎలాంటి విపత్తు సంభవించినా, ముందుగా స్పందించేది పోలీసులేనని గుర్తు చేశారు. ముంబైలో ఉగ్రవాద దాడి జరిగిన సమయంలోనూ ముందుగా పోలీసులే రక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పండుగలు, వీ.వీ.ఐ.పీల పర్యటనలు ఇలా ఏ రకంగా చూసినా పోలీసులు అందిస్తున్న సేవలు అనితర సాధ్యమైనవని కలెక్టర్ శ్లాఘించారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతుండడం వెనుక పోలీసుల కృషి దాగి ఉందని అన్నారు. మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థుల ఆటకట్టిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా 1986 నుండి ఇప్పటివరకు జిల్లాలో విధి నిర్వహణలో నిమగ్నమై అసువులు బాసిన 19 మంది పోలీసు అమరవీరుల కుటుంబాలకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 189 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 19 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజ్, ఏసీపీ కిరణ్ కుమార్, సీఐలు, ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం

- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, అక్టోబర్ 21, (మనం న్యూస్): అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని బిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరు అవునన్నా కాదన్నా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అందులో మొదట గెలిచే సీటు హుజురాబాద్‌దే అని హుజురాబాద్ లో బిఆర్ఎస్‌కు ఎవరు ఊహించని మెజారిటీ వచ్చి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ చైర్మన్ మాజీ పోల్నేని సత్యనారాయణ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రమేష్, గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు బొనగాని మొగిలి,ఒల్లాల చిరంజీవి,కొండపాక సదానందం,ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, నాగపూరి సదానందం, బొనగాని రమేష్, పైడిపల్లి రాజు, మాచర్ల సదానందం గౌడ సంఘం నాయకులు గౌడ కులస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పథకాల ఆశ జూపి మభ్యపెడుతున్న ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు ఆరెపల్లి మోహన్



తిమ్మాపూర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): మానకొండూర్ నియోజకవర్గంలో పదేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఆరెపల్లి మోహన్ ఆరోపించారు. శనివారం తిమ్మా పూర్ మండలంలోని పోరండ్ల, మన్నెంపల్లి, మల్లా పూర్, పోలంపల్లి, మొగిలిపాలెం తదితర గ్రామాల్లోని పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులతో, బీజేపీ కార్యకర్తలతో ఆరెపల్లి మోహన్ సమావేశమయ్యారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల నియోజక వర్గంలోని పలు గ్రామాలలో ముందస్తుగా పర్యటించి, గ్రామ సమస్యలు, ప్రజల సమస్యలపై వారి అభిప్రా యాలు, సమస్యలు, ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను అని అన్నారు. అనంతరం తిమ్మాపూర్ మండల కేంద్రంలో మీడియా ప్రతిని ధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం నేదునూర్‌లో గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో పవర్ ప్రాజెక్ట్ కోసం వివిధ వర్గాలకు చెందిన ప్రజల నుండి సేకరణ చేసిన సుమారు 500 ఎకరాల భూముల గురించి గానీ సంబంధిత ప్రాజెక్టు గురించి గానీ, రామక్రిష్ణకాలనీలో నిరుపేద రైతుల నుండి సేకరించిన భూములను వ్యాపార పరంగా వినియో గించవద్దని గత 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అసెంబ్లీలో ఎప్పుడైనా మాట్లాడినావా అంటూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను పత్రికా ముఖంగా ప్రశ్నించారు. రామక్రిష్ణకాలనీలో సుమారు 100 ఎకరాల భూములను రైతుల నుండి బలవంతంగా అతి తక్కువ ధరకు కొనుగోలు చేసిన భూములను అధికార బిఆర్ఎస్ ప్రభుత్వం టౌన్ షిప్ పేరుతో ప్లాట్లు ఏర్పాటు చేసి ఎక్కువ ధరలకు అమ్ముకోవడం బాధాకరమని, దీనితో రైతులకు, పేదలకు తీవ్ర అన్యాయం, నష్టం జరిగిందని కావున వెంటనే వాటిపై వచ్చిన లాభాలను భూయజమానులకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు లాంటి వివిధ ప్రభుత్వ పథకాలకు సంబం దించిన ప్రొసీడింగ్స్ ఇంకా లబ్ధిదారులకు ఇవ్వలే దని, ఎదో ఒక పథకం ఇస్తామని ఆశజూపి ప్రజలను బిఆర్ఎస్ నాయకులు మభ్య పెడుతున్నారని ఆరో పించారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆశీస్సుల మేరకు బీజేపీ తరపున తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటాననే విష యాన్ని ప్రజలకు తెలిపినప్పుడు వారంతా తనకు పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో కవ్వంపల్లి సత్యనారాయణ గావొచ్చు, రసమయి బాలకిషన్ కావొచ్చు ఈ ఇద్దరు నాయకులతో దళితులకు ఎటు వంటి న్యాయం జరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వ రాచారి, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మాజీ ఎంపీ టీసి తోడేంగ కొమురయ్య, మాజీ సర్పంచ్ సదిరే సత్తయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు చింతం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, మామిడి రాజు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



నిజామాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వివిధ అంశాలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై శనివారం రాష్ట్ర డీ.జీ.పీ అంజనీకుమార్ యాదవ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు సీ.ఈ.ఓ దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులను సత్వరమే పరిశీలిస్తూ, వెంటదివెంట ఎన్నికల సంఘానికి సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పంపించాలని సూచించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా జారీ చేయాల్సిన అనుమతుల విషయంలోనూ జాప్యానికి తావులేకుండా చూడాలని, ప్రతిరోజు ఎంసిఎంసికి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సి. విజిల్ ఫిర్యాదులను వెంటదివెంట పరిశీలిస్తూ క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదికలు అందించాలన్నారు. సి.విజిల్ యాప్ గురించి ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కాగా, నగదు జప్తు చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ ప్రజలు, వ్యాపార వర్గాలు వంటి వారు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని హితవు పలికారు. రూ. పది లక్షలకు పైగా నగదు పట్టుబడిన సందర్భాలలో ఆదాయపన్ను శాఖ అధికారులకు స్వాధీనపర్చాలని సూచించారు. నగదు, బంగారం, ఇతర వస్తువులను జప్తు చేసినప్పుడు పూర్తి పారదర్శకతను పాటించాలని, పట్టుబడిన వాటి వివరాలను ఎప్పటికప్పుడు మీడియాకు వెల్లడించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలను సరిచూసుకోవాలని, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయంలోనూ తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. ఇదివరకు సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా పరిగణిస్తూ క్షేత్రస్థాయిలో ప్రస్తుతం తాజాగా నెలకొని ఉన్న పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీ.ఈ.ఓ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బాల సదనంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



కరీంనగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): స్థానిక క్రిస్టియన్ కాలనీలోని బాల సదనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సద్దుల బతుకమ్మ సంబురాలను పిల్లలతో కలిసి శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితిచైర్ పర్సన్ ధన లక్ష్మి, డీసీపీఓ శాంత, డీసీసిఎచ్‌ఎల్ సంపత్, బాల సదనం సూపరిం టెండెంట్ సంతోషి, బాలల సంక్షేమ సమితి సభ్యులు రాధ, శేఖర్, అర్చన, విజయ్, శిశు గృహ మేనేజర్ తెజశ్విని, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ పుష్పలత, సభ్యులు సాయికిరణ్, మహేష్ ప్రియాంక, పాల్గొన్నారు.

## నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు



నిజామాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డిల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు ప్రక్రియ నిర్వహించారు. రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రో ల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి. ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చారు. ఎలాంటిలో టుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ. సీ సూచనలకు అనుగు ణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో నిజామాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, నిజామా బాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవ న్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## రాగట్లపల్లెలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 21, (మనం న్యూస్): మండలంలోని రాగట్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ్ రావు, ఎంపీపీ పిల్లి రేణుకలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాగ ట్లపల్లె గ్రామానికి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామస్తులందరూ ఈ ప్లాంట్ ను విని యోగించుకోవాలని కోరారు. ముందు ముందు తన వంతుగా మరింత సాయం చేస్తానని తెలిపారు. అనంతరం జడ్పిటిసి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ గ్రామంలో ఏళ్ల నాటి నుంచి మంచినీటి సమస్య ఉందని తెలిపారు. దాన్ని గుర్తించి సాయం చేసిన వెంకట్ రెడ్డిని ప్రశంసించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ వెంకట్ రెడ్డి ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి సుజాత మహేందర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మందాటి రాము, సీని యర్ నాయకులు మందాటి మల్లేష్, మందాటి సతీష్, మందాటి లక్ష్మణ్, మానుక సురేష్, నాగం మల్లేష్, నెత్తట్ల శ్రీనివాస్, మానుక మహేష్, మంద నాగరాజు, మందాటి నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసిలో క్వార్టర్లలో చోరీ

జ్యోతినగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఎన్టిపిసి పర్మినెంట్ టౌన్షిప్‌లోని ఐదు క్వార్టర్లలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్ప డ్డారు. టౌన్ షిప్‌లోని బి 9 బ్లాక్‌లోని అద్దెకు ఉంటున్న ప్రైవేటు ఉపా ధ్యాయులకు సంబంధించిన ఐదు క్వార్టర్లలో చొరబడి విలువైన వస్తు వులు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. శనివారం సాయంత్రం సమాచారం తెలుసుకున్న ఎన్‌టిపిసి పోలీసులు, రామగుండం కమిషనరేట్ క్లూస్ టీం బృందం క్వార్టర్లను పరిశీలించారు. దసరా పండుగ సందర్భంగా ఇళ్లకు తాళం వేసి ఉండడాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఈ చోరీకి పాల్పడినట్లు తెలుస్తుంది.

# ఐపీఎస్ అధికారుల బదిలీలు

హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): తెలంగా ణలో పలువురు ఐపీఎస్ అధి కారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా ఐపీఎస్ నితికా పంత్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా నియమితులయ్యారు. 2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన నితికా పంత్ ప్రస్తుతం సైబరాబాద్ మహిళా సెప్టెంబరు డీసీపీగా ఉన్నారు. అయితే పోలీసు శాఖలో టాస్క్‌ఫోర్స్ కీలకం. ఇంతటి కీలకమైన టాస్క్‌ఫోర్స్‌కు డీసీపీగా మహిళ నియామకం కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఉన్న రాధాకిషన్‌రావు బదిలీ అయ్యారు. పదవీ విరమణ తర్వాత కూడా నాలుగేళ్లుగా ఆ పదవిలో కొనసాగుతున్నారు. తెలంగాణలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సుదీర్ఘకాలంగా కీలక టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న రాధాకిషన్ రావుపై ఈసీ చర్యలు తీసుకుంది. ఈసీ ఆదేశాల మేరకు ఆయనను ఆ బాధ్యత నుంచి తప్పించారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి సాన్నిహిత్యం ఉన్నందునే రాధాకిషన్‌రావును తప్పించారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈసీ తొలగించిన మరో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవిని కేటాయించింది. ఆయన టిఎస్‌పిఏ జాయింట్ డైరెకర్‌గా నియమితులయ్యారు. ఇటీవల ఆయనను వరంగల్ కమిషనర్ పోస్టింగ్ నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. టీఎస్పీఎస్‌ఏ డిప్యూటీ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, గ్రే హౌండ్స్ ఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐడీ ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి డీసీపీ సునీతామోహన్, సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ రోహిత్ రాజ్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ ఆర్.వెంకటేశ్వర్లులకు ప్రభుత్వం పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చింది. అయితే. ఈసీ వేటుకు గురైన మరో ఇద్దరు సీపీలు సీవీ ఆనంద్, సత్యనారాయణలకు పోస్టింగ్ ఇవ్వకపోవడం గమనార్హం.

### రెండో రౌండ్‌లో ఐపీఎస్ అధికారులను బదిలీ..

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాల మేరకు తెలంగాణ పోలీసులు, ప్రత్యేకించి నగరానికి చెందిన అత్యున్నత పోలీసు సిబ్బందిని బదిలీ చేసి కొత్త పాత్రల్లో నియమించారు. ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, టాస్క్‌ఫోర్స్, హైదరాబాద్ సిటీ, సి.రాధాకృష్ణ తక్షణమే అమల్లోకి వచ్చారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ నిర్ణయించిన విధంగా అధికారికి పోస్టు బాధ్యతలు అప్పగించాలని కూడా ఆదేశించారు.

### ఇతర బదిలీలు..

1.గ్రే హౌండ్స్ గ్రూప్ కమాండర్ బిరుదరాజు రోహిత్ రాజు హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా బదిలీ అయ్యారు.

2. బి.బాలస్వామి, డిసిపి, స్పెషల్ బ్రాంచ్, రాచకొండ, హైదరాబాద్, సౌత్ వెస్ట్ జోన్, డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ చేయబడి, పోస్ట్ చేయబడ్డారు.

3. నితికా పంత్, డిసిపి, మహిళా భద్రత, సైబరాబాద్, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా బదిలీ చేయబడింది.

4.హైదరాబాద్‌లోని అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చేతన మైలభతుల పెద్దపల్లి, రామగుండం కమీషనరేట్లోని డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి)గా బదిలీ చేయబడ్డారు.

5. తరుణ్ జోషి, ఐజీపీ, శిక్షణ, హైదరాబాద్, బదిలీ చేయబడి, రాచకొండ జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్‌గా నియమించబడ్డారు.



### మొదటి రౌండ్..

1.అక్టోబర్ 11, తొలి రౌండ్‌లో ఎన్నికల సంఘం తెలంగాణలోని 25 మంది పోలీసు కమీషనర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, తొమ్మిది మంది జిల్లా మెజిస్ట్రేట్లు, నలుగురు కార్యదర్శులు, ప్రత్యేక కార్యదర్శులతో సహా పలువురు పోలీసు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

2.బదిలీ అయిన అధికారులను వెంటనే వారి సంబంధిత జూనియర్లకు బాధ్యతలు అప్పగించాలని పోల్ ప్యానెల్ కోరింది. షంట్ అవుట్ అయిన వారి స్థానంలో గురువారం సాయంత్రంలోగా అధికారుల బృందాన్ని పంపాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

3. రాష్ట్రంలో 13 మంది ఎస్పీలు, పోలీసు కమిషనర్లను బదిలీ చేస్తూ కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు బదిలీ అయిన 13 మంది పోలీసు అధికారుల్లో తొమ్మిది మంది నాన్ క్యాడర్‌పోలీసుఅధికారులు.

4. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్లు బదిలీ అయ్యారు. పనితీరు మరియు సంబంధిత ఇన్పుట్లను అంచనా వేసిన తర్వాత, తెలంగాణలోని రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల్లోని నలుగురు డీఈఓలను కూడా బదిలీ చేశారు.

# భూమిని కాపాడుకొందాం.. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదిద్దాం

హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): పర్యావరణానికి ప్రమాదంగా మారిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేదించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పిలుపునిచ్చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై డా. బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఒకరోజు వర్క్ షాప్‌ను ఆమె ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ రాజీవ్ శర్మ తోపాటు సచివాలయంలోని వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువుల వాడకాన్నిఅలవాటు చేసుకోవాలని సూచించారు సీఎస్ శాంతి కుమారి. ప్లాస్టిక్ నిషేధం పై ఇప్పటికే ప్రభుత్వం పలు ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్లాస్టిక్ నిషేధాన్ని సచివాలయ స్థాయిలో స్వచ్ఛందంగా పాటించడం ద్వారా ఆదర్శంగా నిలవాలని కార్యదర్శులకు సూచించారు. ప్రస్తుతం వినియోగిస్తున్న ప్లాస్టిక్ లో కేవలం 9 శాతం మాత్రమే రీ-సైక్లింగ్ జరుగుతోందని, మిగిలిన ప్లాస్టిక్ వ్యర్థాలు నాలాలు, చెరువులు, నదీ జలాల్లో కలుస్తూ జీవనానికి పెను ముప్పుగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే, రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 17 లక్షల మంది స్వయం సహాయక బందాల మహిళలతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై పౌరులను చైతన్య పరుస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, ప్రతీ గ్రామంలో చెత్త నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేస్తున్నామని వివరించారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని సచివాలయంలో స్వచ్ఛందంగా నిషేధించి, ప్రత్యామ్నాయాలను వాడడం ద్వారా కార్యదర్శుల నుండి, ప్రతీ అధికారి, ఉద్యోగులు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ప్రధానంగా, వాటర్ బాటిళ్లు, కవర్లు, ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, స్ట్రాలలో ప్లాస్టిక్ ఎక్కువగా వాడుతున్నారని, వీటి స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువులు వాడాలని కోరారు. కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల ఇది సాధ్యం కాదని, స్వచ్ఛందంగా సామాజిక బాధ్యతతో పాటించాలని అన్నారు. ఇక రాష్ట్రాన్ని సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో వ్యక్తిగంతగా కషి చేయాలని కాలుష్య నివారణ మండలి చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ పిలుపునిచ్చారు. ప్లాటిక్ నిషేధంపై ఇప్పటికే జిల్లా స్థాయిలో కమిటీలున్నాయని, ప్రజా చైతన్య కార్యక్రమాలను మరింత విస్తత స్థాయిలో చేపట్టాలని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో వినియోగించే ప్రత్యామ్నాయ వస్తువులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సి.ఎస్ శాంతి కుమారి ప్రారంభించగా, ఈ వర్క్ షాప్‌కు హాజరైన కార్యదర్శులు, ఉన్నతాధికారులు సందర్శించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి భూమిని కాపాడుకొందాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ ఆవిష్కరించారు.

# నన్ను చంపేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం

- సుపారీ గ్యాంగ్‌ను రంగంలోకి దింపారు
- మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు సంచలన వ్యాఖ్యలు



మంచిర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే తనను చంపాలని సుపారీ గ్యాంగ్ పక్కా రాష్ట్రాల నుండి రంగంలోకి దింపారని. జిల్లాలో అలజడి రేపి లబ్ది పొందాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆ మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలు ఇప్పుడు ఆ నియోజకవర్గం వర్గంలో తీవ్ర చర్చకుదారితీశాయి. ఇంతకీ ఎవరా నేత.. ఆయన చేసిన ఆరోపణల్లో నిజమెంత. మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు సిట్టింగ్ ఎమ్మెల్యే కం బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు పై సంచలన ఆరోపణలు చేశారు. తనను హతగయ చేసేందుకు నియోజక వర్గంలో విధ్వంసం సష్టించేందుకు.. ఎమ్మెల్యే దివాకర్ రావు ఆయన కొడుకు విజిత్ రావు కలిసి కుట్రలు పన్నారని. రాయలసీమ, ఆంధ్ర ప్రాంతం నుంచి సుపారీ గ్యాంగ్‌ను రంగంలోకి దింపారని సంచలన ఆరోపణలు చేశారు. మంచిర్యాల నియోజక వర్గంలో ఘర్షణలు చెలరేగేలా చేసి శవ రాజకీయాలతో లబ్ది పొందాలని కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే దివాకర్ రావు పై మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ మంచిర్యాల అభ్యర్థి ప్రేంసాగర్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రేమ్ సాగర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని గమనించిన ఎమ్మెల్యే దివాకర్ రావు.. గుంటూరు, కర్నూల్ నుంచి గుండాలను తీసుకువచ్చాడని.. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే వారికి రెండు నెలలుగా ఆశ్రయం ఇచ్చాడని.. వారి అడ్రస్ లతో వివరించారు మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు. రానున్న ఎన్నికల్లో గొడవలు, అలజడలు సష్టించి మంచిర్యాల జిల్లా ప్రజలను భయపెట్టేందుకు భారీ కుట్ర పన్నారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం వారి ఆచూకీ బయటపడడంతో మకాం మార్చారని%ా% తనపై భౌతిక దాడులు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే దివాకర్ రావు పాలనలో నియోజకవర్గం లో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగాయని.. యువత మత్తుకు బానిసలు అయ్యారని ఆరోపించారు. మంచిర్యాల లో ఈయన పాలనలో నడి రోడ్డు సుపారీ హత్యలు జరిగాయని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు పట్టపగలు బహిరంగంగా మహిళను హత్య చేశారని.. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మహిళను దారుణంగా హత్య చేశారని.. రియల్ ఎస్టేట్ గొడవలో ఆయన బంధువు సైతం హత్యకు గురయ్యారని.. ఇవన్నీ సుపారీ హత్యలే అని మరోసారి అలాంటి అలజడినే ఈ ఎన్నికల సమయంలో చేయాలని కుట్రలు పన్నారని ఆరోపించారు ప్రేంసాగర్ రావు.అయితే ప్రేంసాగర్ రావు చేసిన కామెంట్స్ పై ఎమ్మెల్యే దివాకర్ రావు ఎలా స్పందిస్తారన్నది నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికల సమయంలో చేసిన కామెంట్స్ కావడంతో ఎలక్షన్ కమిషన్ ఫోకస్ చేస్తుందా.. ? ఈ కామెంట్స్‌ను సీరియస్‌గా తీసుకుంటుందా లేదా చూడాలి.

# వచ్చే వారం కాంగ్రెస్ పూర్తి స్థాయి మేనిఫెస్టో

హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఇప్పటికే ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో తమదే విజయం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. వచ్చే ఎన్నికల్లో తమ అధికారం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల ప్రకటనతో తమదే అధికారం అని భావిస్తున్న కాంగ్రెస్. ఈ హామీలు సరిపోవని మరికొన్ని హామీలు ఇచ్చేందుకు మేనిఫెస్టో రూపంలో సిద్ధమవుతోంది. తెలంగాణ ఎన్నికల వేళ ఓటర్లపై రాజకీయ పార్టీలు వరాలు జల్లులు కురిపిస్తామని హామీ ఇస్తున్నాయి. తమ పార్టీకి అధికారం అప్పగిస్తే.. ఏం చేయాలో టీపీసీసీ మేనిఫెస్టో కమిటీనీ ఏర్పాటు చేసుకుని మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆ కమిటీ అధ్యక్షుడిగా చేసిన కాంగ్రెస్ పార్టీ ఆ కమిటీకి మానిఫెస్టో రూపకల్పనపై పూర్తి స్థాయి అధికారాలు ఇచ్చింది. ఇప్పటికే మేనిఫెస్టో రూపకల్పన కోసం అనేక జిల్లాల పర్యటనతో పాటు హైదరాబాద్‌లో అనేక సంఘాల నుంచి వినతులు తీసుకున్నది మేనిఫెస్టో కమిటీ. అయితే అనేక చర్చిల తర్వాత ఇప్పుడు అమలవుతున్న పథకాలను మరింత మెరుగుపరుస్తూ.. మరికొన్ని విధానపరమైన నిర్ణయాలు, అభివద్ధి పనుల శంకుస్థాపనకు సంబంధించిన డిటెయిల్ రిపోర్ట్ మేనిఫెస్టోలో ఉంటుందని మేనిఫెస్టో కమిటీ చెబుతోంది. వచ్చే వారం అధికారికంగా మానిఫెస్టో విడుదల చేస్తామని మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు తెలిపారు. అనేక సమస్యలకు పరిష్కారంతోపాటు కొత్త హామీలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వబోతుందని అయిన చెప్పారు. ప్రకటించిన ఆరు గ్యారంటీలు కాకుండా కొత్తగా కొన్ని హామీలు ఉండబోతున్నాయని స్పష్టం చేశారు. మా గ్యారెంటీలు సాధ్యం కాదని బీఆర్ఎస్ చెప్పనే మా గ్యారెంటీలలో మార్పులు చేసి బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించింది అని తీవ్రంగా ఆరోపించారు. సింగరేణి కార్మికులతో పాటు ఉద్యోగుల విషయంలోనూ ఒక స్పష్టమైన వైఖరిని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రూపంలో తెలపాలని అనుకుంటున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. దీంతో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎటువంటి అంశాలు ఉంటాయని ఆసక్తి నెలకొంది. తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారతున్నారు. ఆదిలాబాద్‌లో హస్తం పార్టీ ఆశావహులు హై టెన్షన్ వాతావరణం కొనసాగుతుంది. కేవలం 3 నియోజకవర్గాలు మాత్రమే టికెట్లు ఫైనల్ కాగా.. మిగిలిన ఏడు నియోజకవర్గాల్లో ఇంకా టికెట్లు ఖరారు కాకపోవడంతో ఉత్కంట రేపుతోంది. కొత్తగా పార్టీలోకి చేరుతున్న తాజా మాజీ ఎమ్మెల్యేలతో పాత నేతల్లో సైతం మరింత పీక్ కు చేరుతుందంట. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంట్రీతో తమ టికెట్ ఎక్కడ గల్లంతవుతుందో అని తెగ ఆందోళన చెందుతున్నారంట ఉమ్మడి ఆదిలాబాద్ కాంగ్రెస్ ఆశావహులు. మారుతున్న రాజకీయ సమీకరణాలతో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల్లో కొత్త ఆందోళన మొదలైంది. కనీసం సెకండ్ లిస్టులో అయినా తమ పేర్లు ఉంటాయో లేదో ప్రచారం చేసుకోవాలో లేదో అని ఆందోళన చెందుతున్నారు కాంగ్రెస్ నేతలు. అధికార పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంటే.. తాము మాత్రం ఇంటికే పరిమితం కాకతప్పడం లేదని.. ఎప్పుడు ఏ నిమిషాన ఏ సమాచారం వినాల్సి వస్తుందో అని వణికిపోతున్నారంట. ఆయా నియోజకవర్గాల ఆశవాహుల ఆశలు దక్కేనా.. లేదా సిట్టింగ్ ఎమ్మెల్యే లు, మాజీ ఎమ్మెల్యేల ఎంట్రీతో ఆశలు గల్లంతవడం ఖాయమా అన్న అంశాలు ఆసక్తి రేపుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని పదికి పది నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది కాంగ్రెస్ అదిష్టానం. అధినాయకత్వం ఆలోచన ఎలా ఉన్నా.. టికెట్ల ఖరారు ఆలస్యం అవుతుండటంతో ఆశావహుల్లో మాత్రం టెన్షన్ పీక్స్ చేరుతుంది. ఫస్ట్ లిస్ట్‌లో ఎలాంటి వర్గపోరు లేని మంచిర్యాల, బెల్లంపల్లి, నిర్మల్ స్థానాలను మాత్రమే ఖరారు చేసింది అధిష్టానం. మిగిలిన ఏడింటిలో టికెట్ పోటీ తీవ్రంగా ఉండటం, వర్గ పోరు అంతకు మించి అన్నట్లుగా ఉండటం.. ఇది చాలదన్నట్టు బీఆర్ఎస్‌లో టికెట్ దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం హస్తం తీర్థం పుచ్చుకోవడంతో ఉత్కంఠ రేకెత్తిస్తోంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించే రెండవ లిస్ట్‌పై హై టెన్షన్ నెలకొంది. ఎవరికి టికెట్ దక్కుతుందో. ఎవరి బరిలో నిలుస్తారో. టికెట్ రాకపోతే మా పరిస్థితి ఏంటో. అన్న ఆందోళనే ఆశావహుల్లో కనిపిస్తోంది. దీంతో ప్రచారానికి పులిస్టాప్ పెట్టి అధిష్టానం కబురు కోసం ఎదురుచూస్తున్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎన్ఆర్ఐ నేత కంది శ్రీనివాస్ రెడ్డి, బోథ్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఖానాపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్, ఆసిఫాబాద్ లో శ్యాంనాయక్, ముథోల్‌లో మాజీ ఎమ్మెల్యే నారయణ రావు పటేల్‌ల ఎంట్రీతో ఇన్నాళ్లు తమకే టికెట్ పక్కా అనుకుని గల్లీ గల్లీ చుట్టేసిన నేతలు డైలామాలో పడక తప్పలేదు. పారాచూట్ నేతలకే టికెట్లు దక్కితే ఇక మా దారి గోదారే అన్న ఆవేదన సైతం వ్యక్తం చేస్తున్నారు.

దీంతో నిన్న మొ న్నటి వరకు విస్తతంగా గడపకు గడపకు ప్రచారం చేసిన నేతలు సైతం టికెట్ల ప్రకటన వరకు ఎదురు చూడాల్సిందే అని సైలెంట్ అయిపోయా రంట. ఒక వేళ టికెట్ రాకుంటే ఏం చేయాలన్న విషయంపై అనుచరులు, కార్యకర్తలతో విస్తత చర్చలు సైతం కొనసాగిస్తున్నారంట. మరోవైపు కా మ్రేడ్లతో పొత్తుల నేపథ్యంలో చెన్నూరు నియోజక వర్గం సీపీఐకి వెళ్లనుం దన్న సమాచారంతో ఇన్నాళ్ళు కోటి ఆశలతో ఉన్న కాంగ్రెస్ క్యాడర్ చె న్నూరు విషయంలో తీవ్ర ఆవేధనతో కొనసాగుతుంది. టికెట్ గల్లంతు స మాచారంతో ఇన్నాళ్లు గల్లీ గల్లీ చుట్టేసిన నేతలు ఒక్కసారిగా డీలా ప డిపోక తప్పలేదు. టఉమ్మడి ఆదిలాబాద్ లో మెజారిటీ స్థానంలో నెగ్గా ల్సిందే అనే అంచనాలతో ఉన్న హస్తం అధిష్టానం. చివరికి ఎలాంటి నిర్ణ యం తీసుకుంటుందో. ఎందరు ఆశావహుల ఆశలను ఆవిరి చేస్తుందో ఎ వరికి పట్టం కడుతుందో చూడాలి..!

# సమాజ సేవే పోలీసుల ఊపిరి : డీజీపీ



హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): సమాజ శ్రేయస్సే ఊపిరిగా ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులకు డీజీపీ అంజనీ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి డీజీపీ అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. పోలీసు సేవల్లో తెలంగాణ ముందువరుసలో ఉందన్నారు. భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా మారాయని చెప్పారు. అత్యధిక సీసీ కెమెరాలు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో క్రైం రేట్ తగ్గుతూ వస్తున్నదని వెల్లడించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ సనీడీప్ శాండిల్య, అడిషనల్ డీజీలు సౌమ్య మిశ్రా, శివధర్ రెడ్డి, సంజయ్ కుమార్ జైన్, అనీల్ కుమార్, మహేష్ భగవత్ లతోపాటు పలువురు పోలీసు వున్నతాధికారులు, రిటైర్డ్ డీజీపీలు, రిటైర్డ్ ఉన్నతాధికారులు, అమర పోలీసు కుటుంబాలు పెద్ద ఎత్తున హజరయ్యారు. పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం 'అమరులువారు' అనే పుస్తకాన్ని డీజీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీస్ పరేడ్ ప్రత్యేకతగా నిలిచింది. దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం అమరులైన 189 మంది పోలీస్ అదికారుల పేర్లను ఈ సందర్భంగా చదివి వారి సేవలను స్మరించుకున్నారు.

### పండుగపూట కూడా ప్రజల రక్షణే ధ్యేయంగా రోడ్లపై గస్తీ కాస్తుంటాం..! డిజిపి

ఎలాంటి పండుగనైనా ప్రజలు కుటుంబాలతో గడిపితే పోలీసు సిబ్బంది మాత్రం రోడ్డుపై పెట్రోలింగ్ చేస్తూ ఉంటారని డీజీపి అంజనీ కుమార్ అన్నారు. దేశ ప్రజలు ఇండల్లో ప్రశాంతంగా పండుకుంటున్నారంటే రోడ్డుపై పోలీసుల విధి నిర్వహణే కారణమని తెలిపారు. ఎలాంటి పండుగనైనా ప్రజలు కుటుంబాలతో గడిపితే పోలీసు సిబ్బంది మాత్రం రోడ్డుపై పెట్రోలింగ్ చేస్తూ ఉంటారని తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రజలంతా కుటుంబసభ్యులతో ఇళ్ళల్లో ఉంటే, కానిస్టేబుల్ సిబ్బంది మాత్రం తమ ప్రాణాలను పణంగా పెట్టి రోడ్లపై విధి నిర్వహణ చేశారని గుర్తు చేశారు. విధి నిర్వహణ ఛాలెంజ్లను ధైర్యంగా ఎదుర్కొంటున్న సిబ్బందికి సెల్యూట్ చేస్తున్నానని అంజనీకుమార్ తెలిపారు. గొప్ప విజయం గొప్ప త్యాగం నుండి వస్తుందని అన్నారు.

# ప్రవళిక కేసులో శివరామ్‌కు బెయిల్ బెయిల్ ఇచ్చిన నాంపల్లి కోర్టు

- అన్యాయంగా ఇరికించారన్న మాజీమంత్రి రవీంద్ర నాయక్



హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): టీఎస్ పీఎస్సీ గ్రూప్స్ అభ్యర్థిని ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడు శివరాం రాథోడ్‌కు బెయిల్ వచ్చింది. పోలీసులు శనివారం నాడు నిందితుడు శివరాం రాథోడ్ నాంపల్లి కోర్టు లో ప్రవేశపెట్టారు. గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నిందితుడిని పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన కోర్టు శివరాం రాథోడ్ రిమాండ్‌కు అనుమతించింది. కానీ ప్రవళిక ఆత్మహత్య కేసులో సరైన సాక్ష్యాధాలు లేనందున నాంపల్లి కోర్టు నిందితుడు బెయిల్ ఇచ్చింది. రూ. 5000 వ్యక్తి గత పూచికత్తుతో శివరాంను విడిచి పెట్టాలని పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారిన గ్రూప్2 అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడు శివరాంను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లి కోర్టులో లొంగిపోయేందుకు వచ్చిన శివరాం సరెండర్ పిటిషన్ వేశాడు. ప్రవళిక ఆత్మహత్య కేసు దర్యాప్తులో ఉందని, కేవలం ఎఫ్ఐఆర్ ఆధారంగా రిమాండ్ విధించలేమంటూ శివరాం వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. అనంతరం పోలీసులు నాంపల్లి కోర్టు ప్రాంగణంలోనే శివరాంను అరెస్ట్ చేయడం తెలిసిందే. పెళ్లి చేసుకుంటానని శివరాం నమ్మించి మోసం చేయడంతోనే ప్రవళ్లిక ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలో ప్రవళిక ఆత్మహత్య విషయంపై శివరాంపై 417, 420, 306 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇదిలావుంటే ప్రవళిక ఆత్మహత్య కేసులో సంబంధం లేని గిరిజన యువకుడిని ఇరికించారని మాజీమంత్రి రవీంద్రనాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని గిరిజనులకు రవీంద్రనాయక్ పిలుపునిచ్చారు. డీసీపీ తన ఉద్యోగం కోసం గిరిజన యువకుడిని అన్యాయంగా ఇరికించారు. ప్రభుత్వ అసమర్థ నిర్వాకం వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకుంది. ప్రవళిక తల్లిదండ్రులను ప్రగతి భవన్‌కు పిలిపించుకుని ప్రలోభ పెట్టారు. లేని కట్టుకథను అల్లి శివరాంను కేసులో అన్యాయంగా ఇరికించారు. ఆధారాలు లేవని కోర్టు చెప్పినా.. అరెస్ట్ చేయటం దుర్మార్గం. ప్రవళిక ఆత్మహత్యను ప్రేమ వ్యవహారంగా కేసీఆర్ ప్రభుత్వం చిత్రీకరించింది. ఎన్నికల్లో ఇబ్బంది అవుతోందని.. తల్లిదండ్రులను ప్రగతి భవన్‌కు పిలిపించి మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 12శాతం రిజర్వేషన్లు, పోడు పట్టాల పేరుతో.. కేసీఆర్ గిరిజనులను రెండుసార్లు మోసం చేశాడు. గిరిజనులపై అత్యాచారాలను నియంత్రించటంలో ప్రభుత్వం విఫలం అయిందని రవీంద్రనాయక్ పేర్కొన్నారు.

# గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ గెలుపు కష్టమే

- కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎంఎల్ఏ నర్సారెడ్డి ఆసక్తికర వ్యాక్యలు
- సీఎం ఓడిపోతాడనే భయంతో గజ్వేల్ నాయకులతో ప్రత్యేక సమావేశం
- ఇంటిలిజెన్స్ నివేదిక ఆధారంగా సీఎంకు భయం పట్టుకుంది

సిద్దిపేట, అక్టోబర్ 21 (మనం న్యూస్):ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ''సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో కాకుండా వేరే నియోజకవర్గంలో గజ్వేల్ కార్యకర్తలతో మీటింగ్ పెట్టి నాపై దయ చూడాలని, ఇకపై నెలకు ఒక సారి మీతో ఉంటా అని చెప్పే దుస్థితికి వచ్చింది'' అంటూ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాలలో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి కాని ఎప్పుడు వాళ్ళ కార్యకర్తలను బ్రతిమిలాడలేదన్నారు. 10 సంవత్సరాలలో గజ్వేల్ నియోజకవర్గం మండలాలకు ఇంతవరకు వెళ్ళలేదన్నారు. రైతు ఆత్మహత్యలు చేసుకుంటే, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాక ఎంతో మంది చనిపోయారని.. ఇంత వరకు వారిని పట్టించుకోలేదన్నారు. సిద్దిపేట నుంచి గజ్వేల్‌కు బ్రతికి వచ్చిన తమరు గజ్వేల్‌పై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ఇంతవరకు గజ్వేల్‌కు ఏమీ చేయలేదని.. ఇకపై చేస్తా అని అంటున్నారు, అంటే ముఖ్యమంత్రికి 8 సంవత్సరాలు సరిపోదా అని ఆయన ప్రశ్నించారు.

ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లో గజ్వేల్‌లో ఓడిపోతాననే భయంతోనే కార్యకర్తలతో మీటింగ్ పెట్టి బతిమిలా డుతున్నారన్నారు. ''నేను గజ్వేల్ లోకల్ వాడిని మీతోనే ఉంటా'' అని చెప్పుకొచ్చారు.5 సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినవి కూడా కేసీఆర్ 10 సంవత్సరాలలో ఇవ్వలేదని మండిపడ్డారు. దత్తత తీసుకున్న గ్రామాలలో కూడా పెంకుటిల్లు కూల్చి ఇప్పటి వరకు వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. వర్గల్‌లో ప్రభుత్వ భూమిని తీసుకొని వారికి సరైన నష్టపరిహారం కూడా ఇవ్వకుండా, వాళ్ళకి ఇస్తానన్న ప్లాట్‌కు కూడా ఇవ్వకుండా ఆ భూములను కోట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మల్లన్న సాగర్ లో భూములు కోల్పోయిన వారికి ఇప్పటికి ప్యాకేజీలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వకుండా వాళ్ళను అడ్డా మీద కూలీలను చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే భూ నిర్వాసితులకు సరైన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం, గజ్వేల్ ప్రజల ఆశీర్వాదంతో గజ్వేల్‌లో గెలిచాక కేసీఆర్ చేయని అభివృద్ధిని తాను చేసి చూపిస్తానని నర్సారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పటిష్ట చర్యలు

• కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదాములో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం, వివి ప్యాట్ల రాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా జరిపేందుకు జిల్లాలో అవసరమైన చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నవంబర్ 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లా వ్యాప్తంగా 597 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి ప్యాట్ల పంపిణీ ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గానికి 380 బ్యాలెట్ యూనిట్లు, 380 కంట్రోల్ యూనిట్లు, 425 వి వి ప్యాట్లు, సిర్పూర్ నియోజకవర్గానికి 366 బ్యాలెట్ యూనిట్లు, 366 కంట్రోల్ యూనిట్లు, 410 వి వి ప్యాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి వి ప్యాట్లను స్కానింగ్ చేసి పటిష్ట బందోబస్తు మధ్య తరలించడం జరుగుతుందని, స్ట్రాంగ్ రూముల వద్ద 24 గంటలు పోలీసు బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, ప్రక్రియ మొత్తం వీడియో చిత్రీకరించడం జరుగుతుందని, ప్రతి అంశం సిసి కెమెరా పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సురేష్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తన్న



మంచిర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): దండేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మన సతన్న మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సమక్షంలో శనివారం బిఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు దివాకర్‌రావు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్తన్న మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్‌లు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## వైభవంగా దసరా శరన్నవరాత్రులు



నస్పూర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఆర్కే7 మైసమ్మ ఆలయ ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహించారు. శనివారం శరన్నవరాత్రుల్లో భాగంగా ఆర్కే 7గని వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అన్నదానం కార్యక్రమంలో ఉద్యోగులు వారి కుటుంబసభ్యులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఉద్యోగులు, అధికారుల కుటుంబ సభ్యులందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తూ మైసమ్మ ఆలయంలో శాంతి హోమం, లలిత పారాయణం నిర్వహించనున్నట్లు గని మేనేజర్ సాయిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే 7,7ఎ గ్రూప్ ఏజెంట్ మలోతు రాముడు, అన్ని గనుల ఎజెంట్లు, మేనేజర్లు, గని సంక్షేమాధికారి సంతన్, అధికారులు, వివిధ యూనియన్ల ముఖ్య నాయకులు, ఫిట్ సెక్రెటరీలు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న మందమర్రి జిఎం



రామకృష్ణాపూర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఆర్ కె ఓసి అవరణలో నెలకొల్పిన దుర్గమాత నవత్రోత్సవాల్లో భాగంగా శనివారం మందమర్రి ఏరియా జిఎం మనోహర్, సవిత మనోహర్ (సేవ అధ్యక్షురాలు) దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు సింగరేణి కాలరీస్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు,పట్టణ ప్రజలకు కలగాలని, సింగరేణి కాలరీస్ లక్ష్యాలతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ ప్రగతి పథంలో నడిపి సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ ఏజీఎం కేహెచ్‌ఎన్ గుప్తా, ఆర్ కే ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, ఆర్ కే ఓసి మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీతను సన్మానించిన బిజెపి నాయకులు



బెల్లంపల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్): సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డును అందుకున్న సిద్ధిపేటలోని ఎన్సాన్‌పల్లి గురుకుల పాఠశాల, బాలికల కళాశాల పిజిటి సోషల్ గా పనిచేస్తున్న బెల్లంపల్లి పట్టణ పెద్దనపల్లి బస్తికి చెందిన ఓరుగంటి రాధికను బిజెపి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణిలు రాధికను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం కనకం విజయ్ మాట్లాడుతూ పేద ఇంటి నుంచి వచ్చిన రాధిక ఎంతోమందికి విద్యాబుద్ధులను నేర్పి ఇలాంటి అవార్డులను మరెన్నో అందుకోవాలని మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు మేకల రాజశేఖర్, కార్యదర్శులు కనకం శ్రీనివాస్, జిమ్మిడి వెంకటేష్, మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు సుమలత, కనకం రాజు, దొంతమల్ల విశాల్, తిరుపతి, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 30 లోపు ఎస్సీ వర్గీకరణ పరిష్కరించే వారికే మా మద్దతు

• మంద కృష్ణ మాదిగ



మంచిర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): నవంబర్ 30వ తేదీ లోగా ఎస్సీ వర్గీకరణ విషయం పరిష్కరించిన పార్టీకే తమ మద్దతుంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్పష్టం చేసారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అదిలాబాద్ నుండి హైదారాబాద్ వరకు రథయాత్ర చేపట్టిన సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో హైదరాబాద్‌లో మాదిగ విశ్వరూప మహా సభ ను చేపట్టినట్లు దీని విజయవంతం కోసం, రథయాత్ర ద్వార ప్రతి జిల్లా లో మాదిగ జాతిని చైతన్యం చేయడం కోసం రథయాత్రము మొదలు పెట్టినట్లు ఆయన తెలిపారు. తమ సమస్య పట్టించుకోని వారిని ప్రజల్లో ఎండకడుతామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రధాని అయినప్పటి నుంచి ఎన్నో బిల్లులు పాస్ అయిపోయి అమోదం, పొందాయని ,అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును కూడా బిజెపి నవంబర్ లో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అయన డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రం లోని బిజెపి నాయకులు ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ పై చిత్తశుద్ధి ప్రకటించాలని, కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు బిల్లు పెట్టలేదని ప్రతిపక్షం లో ఉన్నప్పుడు బిల్లు పెట్టమని అధికార పార్టీ పై ఒత్తిడి చేయలేదని, కాంగ్రెస్ పార్టీ పెద్దలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ , ఖార్గే తదితరులు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖలు రాయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ లో పెట్టడం కాదు, రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లు ఎస్సీ వర్గీకరణ విషయంలో చొరువ తీసుకోవాలన్నారు. కేసిఆర్ పాలనలో మాదిగలకు అవమానాలు,అనచివేతలు జరుగుతున్నాయని, నిండు అసెంబ్లీలో కేంద్రం వద్దకు అఖిల పక్షాన్ని తిసుకుపోతమన్నారు ,ఇప్పుడు ప్రధాన మంత్రి వద్దకు అఖిల పక్షన్ని తీసుకోని పోవాలని లేని పక్షంలో ప్రజా క్షేత్రంలో అధికార పార్టీకి బుద్ది చెప్పుతామన్నారు.నవంబర్ మొదటి వారంలో పారమెంట్ సమావేశాలు జరుగుతాయని, ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని, ఏ పార్టీ గెలిచిన మాదిగలకు న్యాయం జరగదని ఒక్క వర్గీకరణ ద్వార మాత్రమే మాదిగలకి లాభం చేకూరుతుందన్నారు. విశ్వరూప మహా సభకు ప్రతి ఇంటి నుండి అందరు స్వచ్ఛందంగా రావాలని, ఇది ఎన్నిక సమయమని, మాదిగలకు మా వాట ప్రకారం సీట్లు కేటాయించాలని,19 ఎస్సీ రిజర్డ్ నియోజకవర్గాలలో 14కు తగ్గకుండా సీట్లు కేటాయించాలని అన్నారు, కేసీఅర్ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని, దీనికి మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలే ఉదాహరణ అని,70 శాతం ప్రజా ఆదరణ పొందిన ఓదెలుని బలి పశువు చేశాడన్నారు. డాక్టర్ రాజయ్యను టికెట్ ఇవ్వకుండా చేశాడని, మధిర లో మా మాదిగ బిడ్డకు టికెట్ ఇవ్వలేదని ,మాకు రావాలసిన వాట రాకుండ చేసాడని, మంత్రి వర్గంలో మాకు స్థానం లేకుండా చేస్తున్నాదని విమర్శించారు. కాంగ్రెస్‌లో మాకు గాడ్ ఫాదర్‌లు ఎవరు లేరని, మంచిర్యాల జిల్లా పరిధిలో రెండు సీట్లు మాదిగలకు రావాలని,ఈ మంచిర్యాల జిల్లాలో మాదిగల మెజారిటీ ఎక్కువని, పొత్తుల్లో బెల్లంపల్లి సీపీఐ పార్టీకి ఇవ్వాలని, సిపిఐ కూడా బెల్లంపల్లి సీటును మాత్రమే కోరుకోవాలని, చెన్నూర్‌ను కొరుకోకుడదన్నారు. కాంగ్రెస్‌లో నల్లాల ఓదెలు, డాక్టర్ దాసరపు శ్రీనివాస్, రాధిక ఉన్నరని, బిఅర్‌ఎస్. లో ఉండే కాంగ్రెస్ కోవర్టు నల్లాల ఓదెలు కు టికెట్ రాకుండా చేస్తున్నారని, చెన్నూరు లో మాదిగలకు టిక్కెట్ రాకుండా చేసే వారిని ఒడిస్తామని, మాకు అన్యాయం చేసిన పార్టీని మాదిగ పల్లెలో రాకుండ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య, జిల్లా ఇంఛార్జి గుండా థామస్, పట్టణ ఇంచార్జి చిప్పకుర్తి సతీష్, జిల్లా ఉప ధ్యక్షుడు జలంపల్లి శ్రీనివాస్ మ, గొడిషల దశరతం, మంతెన మల్లేష్, జిలకర శంకర్, చుంచు శంకర్ వర్మ, చెన్నూరి శ్రీనివాస్, మంత్రి మల్లేష్, చిప్పకుర్తి సతీష్, జిల్లపల్లి సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు సరైన న్యాయం



బెల్లంపల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు సరైన న్యాయం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 65 డీప్ బస్తీలో కాంట గ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి ఖాజా ఆధ్వర్యంలో సుమారు వంద మంది ముస్లింలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ గత 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మైనారిటీలకు దక్కిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు.

## ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈవిఎంలు స్ట్రాంగ్ రూంలకు తరలింపు




బెల్లంపల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్): బెల్లంపల్లిలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం జిల్లా కేంద్రం నుంచి రెండు ప్రత్యేక వాహనాల్లో పోలీసు సెక్యూరిటీ మధ్య ఈవీఎంలు, వీవీ ప్యాట్లు బెల్లంపల్లికి చేరుకున్నాయి. బెల్లంపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ పర్యవేక్షణలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీ ప్యాట్లు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. 283 బ్యాలెట్ ఈవీఎంలు, 317 వీవీ ప్యాట్లు పోలింగ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. వీటిని అత్యంత భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు. సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణ, ప్రత్యేక పోలీసు రక్షణ స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేశారు స్ట్రాంగ్ రూములో ఈవీఎంలను భద్రత పరిచి గదులను సీజ్ చేశారు. పోలింగ్ రోజు మాత్రమే ఈవీఎంలు, వీవీ ప్యాట్లను ఆయా పోలింగ్ స్టేషన్లకు తరలిస్తామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ తెలిపారు. గట్టి పోలీసు భద్రత, సాంకేతిక నిఘా పర్యవేక్షణలో ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉంటాయన్నారు.24 గంటలు స్ట్రాంగ్ రూములకు పోలీసు భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుధాకర్, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య, రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం



కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఎస్పీ కె.సురేష్‌కుమార్‌లు హాజరై, పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్, ఆసిఫాబాద్ ప్రాంతంలో 1995 నుండి 14 మంది పోలీసులు సమాజం కోసం, శాంతి భద్రతల కోసం ప్రాణ త్యాగాలను చేశారన్నారు. వారి సేవలను స్మరించుకొని, వారి త్యాగాలను, గుర్తు చేసుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమాజం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఉంటుందంటే దానికి కారణం పోలీసులేనన్నారు. పండగలకు, సెలవులకు అతీతంగా, సరదా సంబురాలకు దూరంగా ఉంటూ, సమాజ శ్రేయస్సు కోసం పరితపించేది పోలీస్ శాఖ అని తెలిపారు. విధి నిర్వహణలో, ప్రాణాలు కూడా త్యాగం చేయడం వల్ల ఈ రోజున సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉంటున్నారని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ కొనసాగుతుంది అని పేర్కొన్నారు. ప్రజలు తమకు వచ్చిన కష్టాలు చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్‌కు రావడానికి భయపడకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎలాంటి భయం లేకుండా ప్రశాంతంగా ఉండడానికి పోలీసులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం అమరవీరుల కుటుంబసభ్యుల సమస్యలను తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర రావు, డీఎస్పీలు వెంకటరమణ, కరుణాకర్, రమేష్, జిల్లాలోని పోలీస్ అధికారులైన సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయల్ సీడ్స్‌తో రైతుకు అధిక రాబడి

• మార్కెటింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్




లక్షెట్టిపేట్, అక్టోబర్ 21, (మనం న్యూస్): రాయల్ కాటన్ సీడ్స్‌తో రైతుకు అధిక రాబడి అని మార్కెటింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని దొనబండ, హాజీపూర్ గ్రామాల్లో రాయల్ సీడ్స్ కంపెనీ రణధీర్ ప్రత్తి పంట పై క్షేత్ర పరిశీలనకు ముఖ్య అతిథిగా కంపెనీ ప్రతినిధులు, మార్కెటింగ్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ సమక్షంలో ఓరగంటి ఉపేందర్ రెడ్డి అనే రైతు రణధీర్ ప్రత్తి విత్తనాలు వాడిన సందర్భంగా రైతుల సమక్షంలో పరిశీలన నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు ఓరగంటి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రాయల్ సీడ్స్ రణధీర్ యొక్క ప్రత్తి పంట వేయడం వలన అధిక దిగుబడి పొందినట్లు తెలిపారు. ముఖ్యంగా మొదటి విత్తనాలు అన్నీ కూడా మొలకెత్తడంతో చాలా సంతోషంగా ఉన్నామన్నారు. అదేవిధంగా పంట పెరగడంలో అధిక వర్షాలు కురిసినప్పటికి కూడా మొక్కలకు ఏలాంటి నష్టం కలగకుండా తెగుళ్ళను తట్టుకొని నిలిచాయని అన్నారు. అధిక వర్షపాతానికి కూడా తట్టుకొని దోమ, పురుగు ను తట్టుకొని నిలుస్తుందని తెలియజేశారు. అనంతరం రీజినల్ మేనేజర్ యాకుబ్ ఆలీ మాట్లాడుతూ ముఖ్యంగా మొక్కలు కాయ, పూత దశలో కూడా పోషక లోపాలను తట్టుకొని పిందెలు పూత రాలకుండా తట్టుకోగల శక్తిని కలిగి వున్నాయని వివరించారు. ప్రధానంగా కాయ సైజు పెద్దగా ఉండి, ప్రత్తి తీయడం సులువుగా ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క రాయల్ సీడ్స్ రణధీర్ బి.జి 2 ప్రత్తి రకం నిర్భయంగా పత్తి రైతులు సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సేల్స్ ఆఫీసర్ కోన రవీందర్ తో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుండి 550 మంది రైతులు, డిస్ట్రిబ్యూటర్స్, డీలర్లు కంపెనీ సేల్స్ ఆఫీసర్స్ అశోక్, మారుతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

లక్షెట్టిపేట్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : పట్టణంలోని న్యాయస్థానం ఆవరణలో శనివారం సాయంత్రం జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ న్యాయవాదులు,న్యాయమూర్తి సతీమణి, కోర్టు సిబ్బంది బతుకమ్మ పాటలతో సంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం ఎజిపి పద్మ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులందరికీ గర్వకారణమన్నారు. ఆడపడుచుల అతి పెద్ద పండుగ బతుకమ్మ అని వివరించారు. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా ప్రతి ఆడపడుచు బతుకమ్మను కొలుస్తూ ప్రకృతి మాత ప్రత్యేకతను చాటుతారని వివరించారు. బతుకమ్మ అంటే బతుకునిచ్చే పండుగ అని తెలిపారు. పార్వతీ పరమేశ్వరుని ప్రీతిపాత్రమైన పండుగ అని ఆమె వెల్లడించారు. రంగు రంగుల పూలను పేర్చి పూజించడం బతుకమ్మ ప్రత్యేకత అని కొనియాడారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కారుకూరి సురేందర్ మాట్లాడుతూ ఆడపడుచుల ఆత్మగౌరవ సూచిక బతుకమ్మ పండుగన్నారు. ప్రతి ఏటా కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలకు, అస్థిత్వానికి ప్రతీక బతుకమ్మ అని వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్, ఏ జీ పీ పద్మ, న్యాయవాదులు అక్కల శ్రీధర్, మల్లికార్జున్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల ఆందోళన, ఐఎన్టీయుసి పోరాటం వల్లే చెల్లింపులు

• శంకర్ రావు



మంచిర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్ ): కార్మికుల ఆందోళనతో పాటు ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఇంధన శాఖ కార్యదర్శి, ప్రస్తుత సిం గరేణి ఇన్చార్జ్ సిఅండ్‌ఎండి సుశీల్ శర్మను కలిసి వివరించడం వల్ల కార్మికులకు న్యాయం జరిగిందని, యాజమాన్యం దిగివచ్చిలాభాల బాట, దసరా పండుగ అడ్వాన్సు లను కార్మికులకు చెల్లించిందని సింగరేణి కోల్ మైన్స్ యూనియన్ శ్రీరాంపూ ర్ ఏరియా వైస్ ప్రసిడెంట్, జె.శంకర్ రావు అన్నారు. శనివారం ఆర్‌కె 5 గని వద్ద కార్మికులతో ముఖాముఖి సందర్భంలో ఆ యన మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు అక్టోబర్ 16వ తారీ ఖున చెల్లించవలసిన లాభాల వాటాను ఎన్నికల కోడ్ నెపంతో నిలిపివేయడం, సకాలంలో చెల్లించక పోవడం అన్యాయమని అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజును కూడా కలిసి విన్నవించడంతో సమస్య పరిష్కారం అ యినట్లు తెలిపారు. కార్మికుల పక్షాన ఉండి కార్మికుల కోసం ని రంతరం పోరాడుతూ, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఐఎన్టీయుసి పనిచేస్తుందన్నారు. అలాగే కార్మికులకు సంబంధించిన పెరక్స్‌పై ఆదాయం పన్ను రద్దు చేయాలని, స్వంత ఇంటి పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని, ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులు భీమ్ రావు, గరిగె స్వామి, సమ్మ రాజయ్య, జీవన్ రావు, రవి, తిరుపతిలు పాల్గొన్నారు.

# వరల్డ్ కప్ నుంచి తప్పుకోనున్న.. రోహిత్ ,కోహ్లీ ?

## న్యూజిలాండ్ మ్యాచ్ తరువాత!



ఐసీసీ ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్లో న్యూజిలాండ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా నాలుగు విజయాలతో దూసుకెళ్తోంది. ఇప్పటివరకు ఓటమి ఎరుగని జట్టుగా నిలిచారు బ్లాక్ క్యాప్స్. పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని ఆక్రమించారు. న్యూజిలాండ్ తరువాత భారత్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. నాలుగు విజయాలు- ఎనిమిది పాయింట్లు టీమిండియా ఖాతాలో ఉన్నాయి. తన తదుపరి మ్యాచ్ ఆడబోతోంది టీమిండియా. న్యూజిలాండ్ను ఎదుర్కొనబోతోంది. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హిమాచల్ ప్రదేశ్లోని ధర్మశాల స్టేడియంలో ఈ పోరు ఆరంభమౌతుంది. ఈ రెండు జట్లకూ ఇది అయిదో మ్యాచ్. ఓటమి అనేది ఎరుగవు ఈ రెండు జట్లు కూడా. వరల్ కప్ 2023లో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్లనూ గెలిచాయి. చెరో ఎనిమిది పాయింట్లతో పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. న్యూజిలాండ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. నెట్ రన్రేట్ ఆధారంగా భారత్ రెండోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా టీమ్ మూడో స్థానంలో కొనసాగుతోంది. న్యూజిలాండ్తో మ్యాచ్ తరువాత సీనియర్లు బ్రేక్ తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. కేప్టెన్ రోహిత్ శర్మ సెతం ఒకట్రెండు మ్యాచ్ల కోసం బ్రేక్ తీసుకుంటాడని చెబుతున్నారు. కివీస్తో మ్యాచ్ తరువాత సుదీర్ఘమైన విరామం రావడం, ముమ్మందు బలమైన జట్లను ఎదుర్కొనాల్సి వస్తోండటం వల్ల బ్రీఫ్ బ్రేక్ తప్పకపోవచ్చని అంటున్నారు. ఈ లిస్ట్లో రోహిత్ శర్మ ఒక్కడే కాదు.. మరో అయిదుమంది కీ ప్లేయర్ల పేర్లు ఉన్నాయి. విరాట్ కోహ్లీ, శుభ్మన్ గిల్, వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, జస్ప్రీత్ బుమ్రా కూడా బ్రేక్ తీసుకోవచ్చని తెలుస్తోంది. వారి కుటుంబ సభ్యులతో గడపడానికి కొంత సమయం ఇచ్చినట్టవుతుందని బీసీసీఐ భావిస్తోన్నట్లు సమాచారం.

### హార్దిక్ పాండ్యాకు రీప్లేస్..?: ఆ ఇద్దరిలో ఎవరు..?

న్యూజిలాండ్తో మ్యాచ్ తరువాత మరో గేమ్ ఆడటానికి వారం రోజుల పాటు ఎదురు చూడాల్సి ఉంటుంది టీమిండియాకు. తన తదుపరి మ్యాచ్ను ఈ నెల 29వ తేదీన ఆడాల్సి ఉంది. బలమైన ఇంగ్లాండ్ను ఢీ కొట్టాల్సి ఉంది. బ్యాక్ టు బ్యాక్ హెవీ మ్యాచ్లే ఇవి. ఈ నేపథ్యంలో కివీస్తో మ్యాచ్ తరువాత వారం రోజుల పాటు మరో గేమ్ లేకపోవడం వల్ల ఆ సమయంలో కీ ప్లేయర్లకు బ్రేక్ ఇస్తే రీఛార్జ్ అవుతారని బీసీసీఐ భావిస్తోంది. ఇంగ్లాండ్తో జరిగే మ్యాచ్ కూడా ధర్మశాలలోనే షెడ్యూల్ అయింది.



# హెండ్రిక్స్ దూకుడు.. క్లాసెన్ ఊచకోత..

రెండు అగ్రశ్రేణి జట్లు అయిన ఇంగ్లండ్ – దక్షిణాఫ్రికా మధ్య ముంబైలోని వాంఖెడే స్టేడియం వేదికగా జరుగుతున్న 20వ లీగ్ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సఫారీలు.. ఇంగ్లండ్ ఎదు ట భారీ లక్ష్యాన్ని నిలిపారు. రీజా హెండ్రిక్స్ (75 బంతుల్లో 85, 9 ఫోర్లు, 3 సిక్సర్లు)కు తోడు రస్సీ వాన్ డెర్ డసెన్ (61 బంతుల్లో 60, 8 ఫోర్లు) నిలకడకు తోడు ఆఖర్లో హెన్రిచ్ క్లాసెన్ (67 బంతుల్లో 109, 12 ఫోర్లు, 4 సిక్సర్లు) వీరవిహారం చేసి శతకం బాదాడు. మార్కో జాన్సెన్ (42 బంతుల్లో 75 నాటౌట్, 3 ఫోర్లు, 6 సిక్సర్లు) కూడా చెలరేగడంతో నిర్ణీత 50 ఓవర్లలో సౌతాఫ్రికా 7 వికెట్ల నష్టానికి 399 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్.. తొలి ఓవర్లో రెండో బంతికి క్వింటన్ డికాక్ వికెట్ తీసి సఫారీలకు షాకిచ్చినా ఆ తర్వాత వికెట్ల కోసం 19 ఓవర్లు వెయిట్ చేయాల్సి వచ్చింది. హెండ్రిక్స్, డసెన్లు రెండో వికెట్కు 121 పరుగులు జోడించారు. ఈ ఇద్దరూ అర్ధ సెంచరీలు పూర్తి చేసుకుని దక్షిణాఫ్రికా మెరుగైన స్కోరు సాధించేందుకు మెరుగైన పునాది వేశారు. ఇంగ్లండ్ సారథి జోస్ బట్లర్ పేసర్లు రీస్ టాప్లీ, డేవిడ్ విల్లే, జో రూట్, గస్ అట్కిన్సన్, మార్క్ వుడ్ లను మార్చి మార్చి ప్రయో గించినా ఫలితం లేకపోయింది. సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని ఎట్టకేలకు అదిల్ రషీద్ విడదీశాడు. రషీద్ వేసిన 19వ ఓవర్లో నాలుగో బంతికి డసెన్.. బెయిర్ స్టోకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తాత్కాలిక సారథి ఎయిడెన్ మార్క్రమ్తో జట్టుకట్టిన హెండ్రిక్స్.. అతడితో కూడా మూడో వికెట్ కు 39 పరుగులు జోడించిన తర్వాత రషీద్ సఫారీలకు మరో షాకిచ్చాడు. 25వ ఓవర్ రెండో బంతికి రషీద్.. హెండ్రిక్స్ను క్లీన్ బౌల్ చేశాడు. హెండ్రిక్స్ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన క్లాసెన్తో కలిసి మార్క్రమ్.. క్లాసెన్తో కలిసి సఫారీ స్కోరుబోర్డును నడిపించాడు. ఈ ఇరువురూ నాలుగో వికెట్కు 69 పరుగులు జోడించారు. 35 ఓవర్లో సఫారీ సారథిని టాప్లీ బోల్తా కొట్టిం చాడు. డేవిడ్ మిల్లర్ (5) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు.

### కసిగా బాదిన క్లాసెన్..

మార్క్రమ్ నిష్క్రమించాక మార్కో జాన్సెన్తో కలిసి క్లాసెన్ రెచ్చి పోయాడు. ఆఖరి ఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు ఇంగ్లీష్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. టాప్లీ వేసిన 41వ ఓవర్లో రెండు బౌండరీ లు బాదిన క్లాసెన్.. అతడే వేసిన 43వ ఓవర్లో రెండు బౌండరీలు ఓ భారీ సిక్సర్ బాది సఫారీ స్కోరుబోర్డును 300 మార్కు దాటించాడు. 40 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన క్లాసెన్.. తర్వాత యాభై పరుగులు చేయడానికి కేవలం 21 బంతులు మాత్రమే తీసుకోవడం గమనార్హం. 61 బంతుల్లోనే క్లాసెస్ శతకం బాదాడు. సిక్సర్లు, ఫోర్లతో కసిగా బాదిన క్లాసెన్.. ఆఖర్లో ఇంగ్లీష్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. చివరి మూడు ఓవర్లలో అయితే బంతి బౌలర్ల చేతిలో కంటే బౌండరీ లైన్ ఆవలే ఎక్కువగా ఉంది. గస్ అట్కిన్సన్ వేసిన 48వ ఓవర్లో జాన్సెన్ రెండు సిక్సర్లు ఓ ఫోర్ బాది 35 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఇక టాప్లీ వేసిన 49వ ఓవర్లో జాన్సెన్ మూడు భారీ సిక్సర్లతో రెచ్చిపోయాడు. ఆరో వికెట్కు ఈ ఇద్దరూ ఏకంగా 138 పరుగులు జోడించారు. చివరి పది ఓవర్లలో సఫారీలు ఏకంగా 143 పరుగులు పిండుకున్నారంటే వాళ్ల విధ్వంసం ఏ మేరకు సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఆఖరికి చివరి ఓవర్లో క్లాసెన్.. అట్కిన్సన్ బౌలింగ్లో బౌల్ అయ్యాడు. సఫారీలకు ఇంగ్లండ్పై ప్రపం చకప్లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఇంగ్లండ్ బౌలర్లలో టాప్లీకి మూడు వికెట్లు దక్కగా రషీద్ రెండు వికెట్లు పడగొట్టాడు.




# నయనతార డ్రీమ్ ప్రాజెక్ట్..?

లేడి సూపర్ స్టార్ నయనతార జోరు మామూలుగా లేదు. ఇటీవలే షారుక్ ఖాన్ 'జవాన్'తో నేషనల్ వైడ్ బ్లాక్ బస్టర్ని అందుకుంది. ఇప్పడు మరో డ్రీమ్ ప్రాజెక్ట్కి సైన్ చేస్తోంది. కమల్ హాసన్, మణిరత్నం కలయికలో ఓ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో కథానాయికగా నయనతారని ఎంచుకున్నారు మేకర్స్. ఇప్పటివరకూ దాదాపు అగ్ర కథానాయకులందరితో జోడి కట్టింది నయన్. కానీ కమల్ హాసన్తో నటించే అవకాశం రాలేదు. కమల్ హాసన్తో పని చేయడం తన డ్రీమ్ అని చాలా సందర్భాల్లో చెప్పింది. ఇప్పుడా డ్రీమ్ తీరబోతుంది. అయితే ఈ సినిమా కోసం నయనతార రేమ్యునిరేషన్ రికార్డ్ రేంజ్లో వుంది. జవాన్ కోసం దాదాపు 10 కోట్లు తీసుకుంది నయన్. ఇప్పుడు కమల్ హాసన్ సినిమాకి రేమ్యునిరేషన్ మరింత పెంచింది. 12 కోట్ల రూపాయిలు ఈ సినిమా కోసం రేమ్యునిరేషన్గా అందుకోనుందని సమాచారం. ఈ రేంజ్లో రేమ్యునిరేషన్ తీసుకుంటున్న తొలి సౌత్ హీరోయిన్గా కూడా రికార్డ్ క్రియేట్ చేసింది నయన్. కమల్ హాసన్ మణిరత్నం కలసి గతంలో 'నాయకుడు' చిత్రంతో అలరించారు.


## వైజయంతీ మూవీస్ 9 ఎమోషన్స్ నుంచి కొత్త పోస్టర్..

టాలీవుడ్ టాప్ ప్రోడక్షన్ సంస్థ వైజయంతీ మూవీస్ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా.. తమ బ్యానర్లో నటించిన కథానాయికలను ఒకొక్కరిగా విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. మొదట 'జగదేక వీరుడు అతిలోక సుందరి'లో శ్రీదేవి చేసిన ఇంద్రజ పాత్ర పోస్టర్ని పోస్ట్ చేసి 'మా ఇంద్రజ' అని క్యాప్షన్ పెట్టింది. ఆ తర్వాత 'మా సీత' అంటూ సీతారామంలో మృణాల్ ఠాకూర్ పోస్టర్ను పోస్ట్ చేశారు. మూడో రోజు ఆజాద్ సినిమాలో అంజలిగా సౌందర్య పోస్టర్ను షేర్ చేశారు. నాలుగో రోజు అమ్మ రాజీనామా సినిమాలో భారతిగా శారద పోస్టర్ని షేర్ చేశారు. అయిదో రోజు ఎవడే సుబ్రమణ్యంలో ఆనందిగా మాళవిక నాయర్ని, ఆరో రోజు కుమారి శ్రీమతిలో శ్రీమతిగా నిత్యా మీనన్ పోస్టర్ని షేర్ చేశారు. ఇక తాజాగా ఏడో రోజు జాతి రత్నాలు సినిమాలో చిట్టిగా ఫరియా అబ్దుల్లా పోస్టర్ని వైజయంతీ మూవీస్ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్గా మారింది.




మనం సినిమా manamcinema

## ఓజీ భామకు క్రేజీ ఆఫర్.. జోడీ రిపీట్..!




హీరోయిన్ ప్రియాంక మోహన్ సూపర్ ఫామ్లో వుంది. ఆమెకు వరుసగా పెద్ద సినిమాల అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఓజీ (ఒరిజినల్ గ్యాంగ్స్టర్) సినిమా చేస్తోంది ప్రియంక. ఈ సినిమా సెట్స్ పై ఉండగానే దళపతి విజయ్, వెంకట్ ప్రభు సినిమాకి సైన్ చేస్తింది. ఇప్పుడు ఆమెకు మరో క్రేజీ అవకాశం వచ్చింది. నేచురల్ స్టార్ నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ మరోసారి కలిసి సినిమా చేయబోతున్నారు. డి.వి.వి. ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై రూపొందనున్న ఈ చిత్రం దసరాకి ప్రారంభం కానుంది. అందులో నాని సరసన ప్రియాంక మోహన్ని కథానాయికగా ఎంపిక చేస్తారని సమాచారం. ప్రియాంక, నాని 'గ్యాంగ్లీడర్' సినిమాతోనే తెలుగు ప్రేక్షకులకు పరి చయమైయింది. తర్వాత 'డాక్టర్' సినిమా విజయంతో మంచి క్రేజ్ని సమపాయించుకుని టాప్ స్టార్స్తో కలిసి నటించే అవకాశాలు అందుకుంది. ఇప్పుడు ఈ జోడి మరోసారి సందడి చేయనుంది. ప్రస్తుతం నాని నటిస్తున్న హాయ్ నాన్న చిత్రం డిసెంబర్లో విడుదల కానుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.